సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
మంగళవారం 4 జూన్ 2024 పేజీలు 8

### ఏకంగా ఎనిమిది సార్లు ఫిర్యాదు చేసినా

# స్పందించని జీహెచ్ఎంసీ

- చార్ కమాన్ అప్దర్ ఖానా వద్ద రోడ్డుపైకి డ్రైనేజీ వాటర్
- తాగునీటి కోసం వచ్చే వారికి నానా ఇబ్బందులు
- జీహెచ్ఎంసీ అధికార్లకు ఫిర్యాదు చేసినా పట్టించుకోని వైనం



చార్మినార్, మేజర్ న్యూస్: ఒక్కసారి ఫిర్యాదు చేసిన స్పందించకపోతే అధికార్లు కాస్త పనిలో ఉన్నారని అర్థంచేసుకోవచ్చు. రెండో, మూడు ఇలా ఏకంగా ఎనిమిది సార్లు ఓ సమస్యపై ఫిర్యాదు చేసినా జీహెచ్ఎంసీ అధికార్ల పట్టించుకోవడంలేదని చార్ కమాన్ అప్ధర్ ఖానా వద్దనున్న స్థానికులు వాపోతున్నారు. ఇంతుకు అక్కడి వారిని వెంటాడుతోంది ఏ సమస్య అంటారా. చారిత్రాత్మక చార్మినార్ వద్దనున్న ఛార్ కమాన్ కు అనుకొని ప్రజల సౌకర్యార్థం తాగునీటి వాటర్ ట్యాంక్ లు ఏర్పాటు చేశారు. వాటినే అప్ధర్ ఖానా అని కూడా పిలుస్తారు. రోజుకు వేల సంఖ్యలో యాత్రికులు, నగర ప్రజలు చార్మినార్ సందర్శనకు వస్తుంటారు. కారణం చారిత్రాత్మక ప్రాంతం మైన చార్మినార్ ఉండటం, అంతేకాకండా బట్టలు, గాజులు ఇలా అనేక రకాల వస్తులు విక్రయించే షాపింగ్ మాల్స్ ఉండటం కూడా ఓ కారణం. చార్మినార్ యాత్రికుల సంఖ్య పెంచాలన్నది ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం. ఇందుకోసం చార్మినార్ చుట్టుపక్కల ప్రాంతాన్ని యాత్రికుల పాదచార ప్రాంతంగా ప్రభుత్వం మార్చేసింది. మరి ఇలాంటి యాత్రికుల, పర్యటకుల, రోజు వచ్చే ప్రజల అవసరాలకు సంబంధించిన వివిధ సమస్యలను విస్మరిస్తోందన్న విమర్శకూడా ఉంది. ఇక ఇలా రోజూ చార్మినార్ కు వచ్చే ప్రజల కు తాగునీటి అవసరం ఎంతో ఉంటుంది. వారి అవసరాలను తీర్చేందుకు వీలుగా చార్ కమాన్ వద్ద అప్ధర్ ఖానా పేరుతో వాటర్ ట్యాంక్ లు ఏర్పాటు చేశారు. ఇక్కడ నిత్యం వందలాది ప్రజలు వచ్చి తాగునీరు తాగుతూ బాటిల్స్ లో నింపుకొని వెళుతుంటారు. అయితే ఇంతటి మంచి సౌకర్యాన్ని వినియోగించుకొనేందుకు ప్రతిబంధకంగా అక్కడి డ్రైనేజీ వాటర్ సమస్యగా మారింది. ఆ తాగునీటి వాటర్ ట్యాంక్స్ ఉన్న చోట మురికి నీరు డ్రైనేజీ నీరు చేరడంతో తాగు నీటి కోసం వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. వీటిని గుర్తించిన స్థానికులు ఈ డ్రైనేజీ నీరు శుభ్రం చేయాలని కోరుతూ స్థానిక జీహెచ్ఎంసీ అధికార్లకు ఇప్పటి వరకు ఏకంగా ఎనిమిది సార్లు ఫిర్యాదు చేశారు. ఇలా ఫిర్యాదు చేయడంతో అధికార్లకు కూడా ఆ సమస్య నోటిపై గుర్తుకు వచ్చేలా తయారైంది. ఇంతగా అధికార్లకు సమస్య తెలిసినా వాటిని ఇంతవరకు పరిష్కరించకపోవడమే విశేషం. 2489/3/6 నెంబర్ తో కూడి ఒక కంప్లయింట్ 1470, 6913 31/5/2024 అనే మరో నెంబర్ తో ఫిర్యాదు చేశారు. కానీ ఇప్పటి వరకు అధికార్లు వాటిని పట్టించుకోలేదు. తాగునీటి సమస్య తలెత్తకుండా అప్ధర్ ఖానా చేస్తుంటే అక్కడి సమస్య పరిష్కరించి ప్రజలు తాగు నీటిని వినియోగించే సౌకర్యాన్ని జీహెచ్ఎంసీ అధికార్లు ఎందుకు కల్పించడంలేదన్న విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా ఈ సమస్యపై అధికార్లు నజర్ పెట్టి సమస్యను పరిష్కరించి చార్మినార్ కు వచ్చే సందర్శకులకు సహాయపడుతారని పర్యాటకులతోపాటు స్థానికులు కోరుతున్నారు

### హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం

# ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం

- మంగళవారం ఉదయం 8.00 గంటలనుంచి ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం
- మొదట పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుకు శ్రీకారం- ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జూన్,4వ తేది మంగళవారం ఉదయం 8.00 గంటలనుంచి హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఓట్ల లేక్కింపునకు అన్ని ఏర్పాట్లు సర్వం సిద్ధం చేయడం జరిగిందని, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని కౌంటింగ్ కేంద్రాలను ఆయన సందర్శించి, ఏన్నికల అధికార,సిబ్బందికి తగిన ఆదేశాలు జారీచేశారు. నాంపల్లిలోని ఏగ్జిబిషన్ గ్రౌండ్‌లో కమలా నెహ్రూ మిగతా 2లో

### దశాబ్ది కాలంలో తెలంగాణ అన్ని రంగాల్లో

# అభివృద్ధి సాధించింది

### పండ్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ముగింపు వేడుకల్లో భాగ ంగా సోమవారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో వనస్థ లిపు రం ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహి ం చార. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దశాబ్ది కాలంలో తెలంగాణ రాష్ట్రం అన్నిరంగాల్లో ఎంతో అభివృద్ధి సాధంచిందన్నారు. ఎల్బీనగర్ నియో జకవ ర్గం అభివృద్ధి విషయంలో ఎంతో అభివృద్ధి మిగతా 2లో

# సిఎం చేతులమీదుగా ఇండియన్ పోలీస్ మెడల్

## అందుకున్న నగర సి.సి.ఎస్. టీమ్-5 ఏసిపి కెఎం కిరణ్‌కుమార్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదనాబాద్ నగర సి.సి.సి.ఎస్. టీమ్-5 ఏ.సి.పి. కె.ఎం. కిరణ్‌కుమార్,తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం సికింద్రాబాద్‌లోని పెరెడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా సి.ఎం. ఏ. రేవంత్‌రెడ్డి విచ్చేసి,ప్రత్యేకంగా నగర సి.సి.ఎస్. విభాగం టీమ్-5 ఏ.సి.పి.గా విధులు నిర్వహిస్తున్న కె.ఎం. కిరణ్‌కుమార్‌కు ఇండియన్ పోలీస్ మెడల్ అవార్డును అందజేశారు. ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఏ.సి.పి. కె.ఎం. కిరణ్‌కుమార్‌కు ఇండియన్ పోలీస్ మెడల్ అవార్డును ప్రకటించిన విషయం పాఠకులకు తె లిసిందే. ఇదిలా ఉండగా ఏ.సి.పి. కె.ఎం. కిరణ్‌కుమార్ గతంలో భూపాలపల్లి సబ్ డివిజన్ ఏ.సి.పి.గా, అనంతరం వనపర్తి డివిజన్ ఏ.సి.పి.గా, విధులు నిర్వహిస్తూ అసెంబ్లీ ఏన్నికల కోడ్‌లో భాగంగా బోదన్ డివిజన్‌కు బదిలీ అయి, అక్కడినుంచి హైదరాబాద్ నగర పోలీస్ కమీషనరేట్‌లోని సి.సి.ఎస్. విభాగం టీమ్-5 ఏ.సి.పి.గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. ఏ.సి.పి. కె.ఎం. కిరణ్‌కుమార్‌కు ఇండియన్ పోలీస్ మెడల్ అవార్డుకు ఏంపిక కావడానికి, ప్రధానంగా గతంలో భూపాలపల్లి సబ్ డివిజన్‌లో ఏ.సి.పి.గా విధులు నిర్వహిస్తున్న సమయంలో మిగతా 2లో



## హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం

# ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం



**మొదటి పేజి తరువాయి :**పాలిటెక్నిక్ కళాశాలలో చార్మినార్ అసెంబ్లీ నియోజ కవర్గం,సరోజినీనా యుడు కళాశాలలో యాకుత్‌పురా నియోజవకవర్గం, నిజాం కళాశాలలో చంద్రాయణ్‌గుట్ట,కోఠిలోని మహిళా డిగ్రీ కళాశాలలో గోషామహల్ నియోజక వర్గం,అంబర్‌పేట్‌లోని బల్దియా గ్రౌండ్‌లో మలక్‌పేట్ నియోజకవర్గం బండ్లగూడలోని ఆరోరా ఇంజినీరింగ్ కళాశాలలో బహదూర్‌పురా నియోజకవర్గం, మాసబ్‌ట్యాంక్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కార్వాన్ నియోజకవర్గం సెగ్మెంట్‌ల ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఆయన ప్రత్యేకంగా సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మే,13వ తేదిన జరిగిన హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవ ర్గం ఎన్నికలకు పోలింగ్ జరిగిందని, ఈ ఎన్నికల్లో మొత్తం 30 మంది అభ్యర్థులు పోటీ చేశారని ఆయన చెప్పారు. పార్లమెంట్ పరిధిలో మొత్తం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని,ఈ నియోజకవర్గంలో మొత్తం 22,06,654 మంది ఓటర్లు ఉండగా, 46.08 శాతం పోలింగ్ జరిగిందని,వయో వృద్ధులు,దివ్యాంగులు 121 మంది ఉండగా, హోమ్ ఓటింగ్ ద్వారా 119 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఆయన తెలిపారు. పోలింగ్ సిబ్బంది 7,620 మంది ఉండగా,6084 మంది సర్వీస్ ఓటర్స్ 08 మంది ఉండగా, 02 మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని ఆయన పేర్కొన్నారు. పోలింగ్ పూర్తి అయిన తర్వాత ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లకు చెందిన ఈ.వి.ఎం.లను స్ట్రాంగ్ రూమ్‌ల్లో భద్రపరిచామని, మంగళవారం ఓట్ల లెక్కింపుకు అధికారులు పూర్తిగా ఎంతో పకడ్బందిగా ఏర్పాట్లు పూర్తి చేశారని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ఎన్నికల కమీషన్ సూచించిన నిబంధనల మేరకు సర్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లను వేరు,వేరుగా ఏర్పాటుచేసి, ఓట్ల లెక్కింపును నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మలక్‌పేట్ అసెంబ్లీ సెగ్మెంట్‌లోని 300 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి 14 టెబుల్స్,22 రౌండ్లు,కార్వాన్ నియోజకవర్గంలో 311 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి 14 టెబుల్స్,23 రౌండ్లు,గోషామహల్ నియోజకవర్గంలో 235 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి 1 టేబుల్స్,17 రౌండ్లు,చార్మినార్ నియోజకవర్గంలో 198 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి 14 టేబుల్స్,15 రౌండ్స్,చాంద్రాయణ్‌గుట్ట నియోజకవర్గంలో 305 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి,14 టేబుల్స్ 22 రౌండ్లు,యాకుత్‌పురా నియోజకవర్గంలో 322 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి,14 టేబుల్స్ 24 రౌండ్లు,బహదూర్‌పురా నియోజకవర్గంకు సంబంధించి 263 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి 14 టేబుల్స్,19 రౌండ్ల వారిగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఆయా నియోజకవర్గాలకు సంబంధించి ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యావని, కౌంటింగ్ కేంద్రాల్లో సి.సి. కెమెరాలను ఏర్పాటు చేశామని, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ఆయా పార్టీల అభ్యర్థులు,ఏజంట్లకోసం సీట్లు కేటాయించామని, లైట్లు,ఫ్యాన్లుకూడ ఏర్పాటు చేశామని,విద్యుత్ నిరంతరంగా ఉండేలా అధికారులు పూర్తి చర్యలు తీసుకున్నారని,కౌంటింగ్‌కోసం108 మంది కౌంటింగ్ సూపర్‌వైజర్లు,125 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు, 123 మంది మైక్రో అబ్జర్వర్లు విధులు నిర్వహిస్తారని ఆయన చెప్పారు. మంగళవారం ఉదయం 8.00 గంటలనుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం అవుతుందని, మొదట పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కిస్తారని,8.30 గంటలనుంచి ఈ.వి.ఎం.ల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ।ప్రారంభం అవుతుందని, ఎన్నికల ఫలితాలను రౌండ్ల వారిగా ప్రకటించడం జరుగుతుందని, ఈ మేరకు ఏప్పటికప్పుడు ఫలితాలను ఎన్నికల కమీషన్ వెబ్‌సైట్‌తోపాటు ఎంకోర్ సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వివిధ రాజకీయ పార్టీల ఏజంట్లకు గుర్తింపు కార్డులను అందజే శామని, గుర్తింపు కార్డులులేని ఏజంట్లు, సిబ్బందిని ఏట్టి పరిస్థితుల్లోను కౌంటింగ్ కేంద్రంలోకి అనుమ తించేదిలేదని, ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందిగా అన్ని ఏర్పాట్లు చేపట్టేందుకు సంబంధిత ఎన్నికల అధికారులకు పూర్తిగా దిశా,నిర్దేశం చేయ డం జరిగిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ఏ.ఆర్.ఓ.లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిఎం చేతులమీదుగా ఇండియన్ పోలీస్ మెడల్

### అందుకున్న నగర సి.సి.ఎస్. టీమ్-5 ఏసిపి కెఎం కిరణ్‌కుమార్

**మొదటి పేజి తరువాయి** ఓ మైనర్ బాలికను అత్యాచారంచేసి, అతి దారుణంగా హత్యచేసిన నిందితుడిని కేవలం 24 గంటల్లోగా పట్టుకుని, నిందితుడిని కటకటాలకు పంపించారు. ఈ సంఘటన గతంలో రాష్ట్రంలో తీవ్ర సంచలనం సృష్టించింది. మైనర్ బాలికను అత్యాచారంచేసి, హత్యచేసి పరారైన నిందితుడిని కేవలం 24 గంటలలోపు పట్టుకున్నందుకు, భూపాలపల్లి జిల్లావాసులందరు అప్పట్లో ఏ.సి.పి. కె.ఎం.కిరణ్‌కుమార్‌ను ప్రశంసల వర్షాన్ని కురిపించి,ఆయనకు ఘనంగా సత్కరించి, అభినందించారు. విధి నిర్వహణలో తనకు అప్పగించిన విధులను ఎంతో బాధ్యతగా,పట్టుదలతో,చాకచక్యంగా నిర్వహించడంలో ఏ.సి.పి. కె.ఎం. కిరణ్‌కుమార్ ఎప్పటికి ముందుంటారన్నది పోలీసు వర్గాలతోపాటు,స్థానిక ప్రజలకు తెలిసిందే. ఏ.సి.పి. కె.ఎం. కిరణ్‌కుమార్‌కు ఇండియన్ పోలీస్ మెడల్ అవార్డును అందుకోవడం తెలంగాణ రాష్ట్ర పోలీసు విభాగానికే ఎంతో గర్వకారణం. ఏ.సి.పి. కె.ఎం. కిరణ్‌కుమార్, ముందు,ముందుగా మరిన్ని అవార్డులను అందుకోవాలని ఆశిద్ధాం.

### దశాబ్ది కాలంలో తెలంగాణ అన్ని రంగాల్లో

## అభివృద్ధి సాధించింది

**మొదటి పేజి తరువాయి :**చెందిందని గుర్తు చేశారు. నాగోల్ నందు ఎస్.టి.పి ప్లాంట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఎస్.ఎన్.డి.పి పనుల వల్ల ఎన్నో సత్ఫలితాలు రావడం జరిగిందని, ఇంకా కొన్ని పనులు చివరి దశలో ఉన్నాయని వాటిని కూడా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పూర్తి స్థాయిలో పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ప్రధాన ట్రాఫిక్ సమస్యలు ఉన్న చోట స్కై, ఫ్లై ఓవర్లు నిర్మించి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పరిష్కారం చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. పేద ప్రజలకు మరింత వైద్య సేవలు అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మూడు మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను నిర్మించడం జరుగుతుందని, ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్నాయని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో ఎల్బీనగర్‌లో మరిన్ని ఫ్లై ఓవర్లు నిర్మించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్ఎమ్ఓ క్రిష్ణ, వనస్థలిపురం మాజీ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, గజ్జల మధుసూదన్‌రెడ్డి, ముద్దగౌని సుమన్‌గౌడ్, మాధవరం నర్సింహ్మారావు, కె. సంజయ్‌కుమార్, మధుగౌడ్, సామ బుచ్చిరెడ్డి, గంగం శివశంకర్, అజయ్ యాదవ్, గౌరిశెట్టి మనోజ్, మిట్టా రామ్మోహన్, కైసర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా ముగిసిన దశాబ్ది వేడుకలు

### పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధించింది : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజులి



దుండిగల్ మేజర్ న్యూస్ : పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కేసీఆర్ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మారిస్తే... అవగాహన లేమి, అనుభవరాహిత్యంతో ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పేర్లు, లోగోలు మారుస్తూ కాలం గడిపేస్తున్నారని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆవేదన వ్యక్తం చేశారు. అమరవీరుల త్యాగాల ఫలితంగా కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు అవుతున్న సందర్భంగా బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు సోమవారం నిర్వహించిన దశాబ్ది వేడుకల ముగింపు వేడుకల్లో భాగంగా మూడవరోజు మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిలతో కలిసి బిఆర్ఎస్ పార్టీ జెండా, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పదేళ్ల బిఆర్ఎస్ పాలనపై రూపొందించిన లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మట్లాడుతూ సమైక్య పాలకుల పాలనలో తెలంగాణ ప్రాంతం నీళ్లు, నిధులు, నియామకాల్లో అడుగడుగున వివక్షకు గురైందన్నారు. ఈ వివక్షతతో స్వరాష్ట్ర సాధనతోనే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుందని భావించి బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ తన ఆమరణ నిరాహార దీక్షతో రాష్ట్రాన్ని సాధించి బీడు భూములతో ఎంతో వెనుకబడిన తెలంగాణ ప్రాంతాన్ని పదేళ్ల కాలంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధితో బంగారు తెలంగాణగా మార్చారన్నారు. కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని మరిచి పేర్లను, లోగోలను మారుస్తూ కాలం గడిపేస్తుందన్నారు. నాడు పరిశ్రమలకు స్వర్గధామంగా నిలిచిన హైదరాబాద్ నగరం నేడు కాంగ్రెస్ పాలకుల అవగాహన లేమి, అనుభవ రాహిత్యంతో పరిశ్రమలు హైదరాబాదును వదిలి ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్ళిపోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పలువురు అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వేడుకలు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం దశాబ్ది ఉత్సవాలు మూడవరోజు ముగింపు వేడుకల సందర్భంగా ముషీరాబాద్ నియోజకవర్గం భారత్ జాగృతి కన్వీనర్ పరకాల మనోజ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో రాంనగర్ చౌరస్తాలో పార్టీ జెండా ఆవిష్కరణ, అమరవీల స్తూపంకి నివాళులర్పించడం జరిగింది. వేలాదిమందికి అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ముషీరాబాద్ నియోజకవర్గం యువ నాయకులు ముఠా జైసింహ భారత్ జాగృతి జనరల్ సెక్రెటరీ తెలంగాణ ఐటి ఫోరం అధ్యక్షులు నవీన్ ఆచారి విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో రామ్ నగర్ డివిజన్ భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు మోజస్ , పార్టీ సీనియర్ నాయకులు పరకాల రజనీకాంత్ గౌడ్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ మర్కా రమేష్ యాదవ్ ప్రవీణ్ నవీన్ , కర్ణ ప్రకాష్ గౌడ్ , ముషీరాబాద్ నియోజకవర్గం భారత్ జాగృతి సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు :

# దక్షిణాదిలో ఎక్స్‌పర్ట్ ప్రెగ్నెన్సీ కేర్ సొల్యూషన్‌ని ప్రారంభించిన కాజల్ అగర్వాల్



హైదరాబాద్ మేజర్ న్యూస్ :భారతదేశంలో 85 శాతం మార్కెట్ వాటా కల్గి ఉన్న మ్యాన్‌కైండ్ ఫార్మా హౌస్ కు చెందిన అగ్రగామి ప్రెగ్నెన్సీ డిటెక్షన్ కార్డ్ (గర్భధారణ పరీక్ష కార్డ్) ప్రెగా న్యూస్, దక్షిణాది మార్కెట్ కోసం ప్రముఖ నటి కాజల్ అగర్వాల్‌తో తన నిపుణులైన గర్భధారణ సంరక్షణ పరిష్కార భాగస్వామిని ప్రారంభించినట్లు సంస్థ ప్రకటించింది. దక్షిణ ప్రాంతంలో తన ఉనికిని విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది మరియు గర్భధారణ సమయంలో అవసరమైన ఉత్పత్తులను అందించే బ్రాండ్ ప్రతిపాదనను మెరుగుపరుస్తుంది. బ్రాండ్ గత మూడు సంవత్సరాలుగా సౌత్ మార్కెట్‌పై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ సందర్భంగా కాజల్ అగర్వాల్ మాట్లాడుతూ, తల్లి మరియు బిడ్డ ఇద్దరి ఆరోగ్యం మరియు శ్రేయస్సును కాపాడటంలో ముందస్తు గర్భధారణ గుర్తింపు యొక్క కీలక పాత్రను పోషిస్తుంది అని తెలిపింది. ప్రెగా న్యూస్ అత్యంత ఖచ్చితమైన గర్భాధారణ ఫలితాలను అందించడంలో ప్రసిద్ధి చెందింది మరియు ఉత్పత్తి విస్తరణతో, బ్రాండ్ సమగ్ర పునరుత్పత్తి పరిధిని అందిస్తుంది.బ్రాండ్ యొక్క నిపుణులైన 'ప్రెగ్నెన్సీ కేర్ సొల్యూషన్ పార్టనర్' మూడు వేర్వేరు గర్భధారణ దశలలో, ఆరు ఉత్పత్తులతో వస్తుంది. గర్భధారణకు ముందు, గర్భధారణ సమయంలో మరియు తర్వాత దశల కోసం సంపూర్ణ గర్భధారణ సంరక్షణ పరిష్కారాన్ని ఇది అందిస్తుంది.మాన్‌కైండ్ ఫార్మా సేల్స్, మార్కెటింగ్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ జాయ్ ఛటర్జీ మాట్లాడుతూ, "గర్భం యొక్క వివిధ దశలకు అవసరమైన ఉత్పత్తులను అందించడం ద్వారా ఈ విభాగంలో సముచిత స్థానాన్ని ఏర్పరచుకున్నందుకు మేము గర్విస్తున్నాము. గర్భాధారణపై సరి అయిన అవగాహన పెంచడానికి, మేము మా బ్రాండ్ అంబాసిడర్ కాజల్ అగర్వాల్‌తో భాగస్వామ్యం చేసాము. ఆమె ప్రభావం ద్వారా, మేము ఈ ప్రాంతంలోని కాబోయే మాతృమూర్తులను చేరుకోవడం మరియు వారికి మెరుగైన సేవలందించడం లక్ష్యంగా పెట్టుకున్నాము"."మాతృత్వం అనేది మీరు గర్భవతి అని తెలుసుకున్న ఆనందంతో ప్రారంభమయ్యే అందమైన ప్రయాణం. ఈ దశలో, ఒక వ్యక్తి ఖచ్చితమైన గర్భధారణ గుర్తింపు సాధనంపై ఆధారపడటం చాలా ముఖ్యం. ప్రెగా న్యూస్ దశాబ్దాలుగా భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన ప్రెగ్నెన్సీ డిటెక్షన్ కిట్‌లలో ఒకటిగా ఉంది మరియు ఈ గౌరవనీయమైన బ్రాండ్‌కు ప్రాతినిధ్యం వహించడం నాకు గర్వకారణం" అని కాజల్ అగర్వాల్ అన్నారు.

### ఆగస్టు 31 నుంచి మారనున్న నిబంధనలకు ముందే సరసమైన ధరతో గ్రీస్లోని మెడిటేరియన్ హెూమ్ లో పెట్టుబడి పెట్టండి... లెప్టోస్ ఎస్టేట్స్.

సోమాజిగూడ/ మేజర్ న్యూస్ యూరోప్లో శాశ్వత నివాసాన్ని పొందాలని భారతీయ కోరుకునే కొనుగోలుదారులను పోత్సహిస్తున్నామని అందులో భాగంగానే ఆగస్టు 31 నుంచి మారనున్న నిబంధనలకు ముందే సరసమైన ధరతో గ్రీస్లోని మెడిటేరియన్ హెూమ్ లోఅంతర్జాతీయంగా హై-నెట్ వర్త్ వ్యక్తులు (కుటుంబంతో), పెట్టుబడిదారులకు యూరోప్లో శాశ్వత నివాసాన్ని కల్పించే అత్యంత సరసమైన నివాస పథకాల్లో ఒకటి గ్రీస్ గోల్డెన్ వీసా (శాశ్వత నివాసం) పథకాన్ని భారత ప్రజల కోసం అందుబాటులో తీస్తున్నామని లెప్టోస్ ఎస్టేట్స్ సంస్థ పేరుకొంది. దీన్ని పొందాలని చాలా మంది కోరుకుంటారు, ఇది యూరోప్ శాశ్వాత నివాసంతో పాటు యూరోప్ వ్యాప్తంగా వీసా లేకుండా ప్రయాణించే వెసులుబాటు కల్పిస్తుందనీ వారు తెలిపారు. శాశ్వత నివాసంతో ఉచిత విద్య, ఆరోగ్యంతో పాటు దేశంలో వ్యాపారాన్ని నిర్వహించుకునే ప్రయోజనాలు కూడా ఇమిడి ఉన్నాయన్నారు.సెప్టెంబర్ నుంచి పెట్టుబడి ప్రారంభ ధర ప్రస్తుతమున్న ధరను పెరిగి రెట్టింపు కానుంన్నదని, అందువల్ల ఇప్పటినుంచే పెట్టుబడులు పెట్టడం మంచిదని వారు తెలిపారు.గ్రీస్ హాలీడే హెూమ్ కొనాలని ఎప్పటి నుంచో కలలుగంటున్న భారతీయులు ఇప్పుడు సత్వరం స్పందించి లెప్టోస్ ఎస్టేట్స్ ద్వారా ఆగస్టు 31 లోపు పారోస్, క్రీట్, శాంటోరిని వంటి అందమైన ప్రదేశాల్లో ఆస్తులు కొనుగోలు చేసి ధరల పెరుగుదల భారాన్ని నివారించుకోవచ్చు.

# మార్కెట్లోకి మాన్‌షన్‌హౌస్ యాపిల్ ఫ్లేవర్డ్ బ్రాందీ విడుదల చేసిన తిలక్‌నగర్ ఇండస్ట్రీస్

హైదరాబాద్, మేజర్ న్యూస్ : తిలక్ నగర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (టీఐ) (బీఎస్ఐ: 507205) (ఎన్ఎస్ఈ: టీఐ), ప్రముఖ భారతీయ విదేశీ మద్యం తయారీదారు (ఐఎంఎఫ్ఎల్), సోమవారం తన ఫ్లాండీ (ప్రీమియం ఫ్లేవర్ బ్రాందీ) కింద కొత్త ఫ్లేవర్ను తీసుకొచ్చినట్టు ప్రకటించింది. మాన్షన్ హౌస్ ఫ్లాండీ ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో సరికొత్త గ్రీన్ యాపిల్ ఫ్లేవర్‌లో ప్రారంభమైంది. ఈ సందర్భంగా తిలక్‌నగర్ ఇండస్ట్రీస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ మిస్టర్ అమిత్ దహనుకర్ మాట్లాడుతూ మా మాన్షన్ హౌస్ ప్రీమియం ఫ్లేవర్డ్ బ్రాందీ ఒక కేటగిరీ- ఫస్ట్ ఆవిష్కరణ. 2023 ఆర్థిక సంవత్సరంలో దీనిని తీసుకొచ్చినప్పటి మార్కెట్‌లలో మంచి ఆదరణ పొందింది. ప్రీమియం బ్రాందీ తయారీలో భారతదేశపు అతిపెద్ద తయారీదారులలో ఒకటైన తిలక్‌నగర్ ఇండస్ట్రీస్, ఇంతకు ముందు ఆరెంజ్, చెర్రీ పీచ్ ఫ్లేవర్‌లలో మాన్షన్ హౌస్ ఫ్లాండీ శ్రేణిని విడుదల చేసింది. తెలంగాణ ప్రముఖ ఐఎంఎఫ్ఎల్ మార్కెట్‌లలో ఒకటి భారతదేశంలోని ఐఎంఎఫ్ఎల్ పరిశ్రమలో 50 శాతం కంటే ఎక్కువ వాటాతో అత్యధిక ప్రెస్టీజ్ %ఁ% అబోవ్ (పీ అండ్ ఏ) విభాగంలో ఒకటిగా నిలిచింది. అదే కాలంలో ఐఎంఎఫ్ఎల్ పీ అండ్ ఏ విభాగంలో దాదాపు 8 శాతం వృద్ధితో పోలిస్తే, 2024 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో బ్రాందీ పీ అండ్ ఏ సెగ్మెంట్ 18 శాతం వృద్ధి చెందిందని అంచనా. అదనంగా, రుచుల పరంగా, గ్రీన్ ఆపిల్ రాష్ట్రంలో ఫ్లేవర్డ్ స్పిరిట్స్ విభాగంలో అత్యధికంగా అమ్ముడవుతున్న ఫ్లేవర్‌గా ఉంది, మార్కెట్ వాటాను పొందేందుకు బ్రాండ్‌కు పెద్ద వేదికను అందిస్తుంది.మొదటిస్థానంలో తిలక్నగర్ ఇండస్ట్రీస్‌తిలక్‌నగర్ ఇండస్ట్రీస్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ అహ్మద్ రహిమ్‌తూలా మాట్లాడుతూ, "మేం భారతదేశంలో ప్రీమియం ఫ్లేవర్ బ్రాందీ విభాగంలో మొదటి స్థానంలో ఉన్నాం. దీనికి తోడు, ఫ్లేవర్డ్ డ్రింక్స్‌కు పెరిగిన డిమాండ్ ప్రధానమైన కాక్‌టెయిల్ కల్చర్ ట్రెండ్ తిలక్‌నగర్ ఇండస్ట్రీస్‌కు మార్కెట్‌లలో పోటీతత్వ ప్రయోజనాన్ని అందిస్తుంది. మాన్షన్ హౌస్ ఫ్లాండీ కొత్త గ్రీన్ యాపిల్ వేరియంట్ వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరచడానికి వృద్ధిని పెంచడానికి అవకాశాలు ఉన్నాయి" అని ఆయన వివరించారు.



# పంజాగుట్ట పోలిస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి..

సోమాజిగూడ / మేజర్ న్యూస్ : గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. దర్యాప్తు అధికారి వెంకట కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం శ్రీనగర్ కాలనీలోని సబ్వే ఉద్యోగి అనిల్ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు గుర్తు తెలియని వ్యక్తి సబ్వే ఎదురుగా అచేతన స్థితిలో పడి ఉన్నాడని తమకు ఫిర్యాదు చేశాడని, ఆమేరకు తమ సిబ్బంది అక్కడికి వెళ్లి చూడగా గుర్తు తెలియని వ్యక్తి మాసిపోయిన బట్టలతో అచేతనంగా పడి ఉండటంతో గుర్తించి వెంటనే ఆసుపత్రికి తరలించామని తెలిపారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే అతను మృతి చెందాడని వైద్య పరీక్షల అనంతరం మృతుని మరణానికి గల కారణాలు తెలుస్తాయని వైద్యులు పేర్కొన్నారని ఎస్ఐ వెంకటకృష్ణ తెలిపారు.మృతుని వయసు 55 నుంచి 60 సంవత్సరాల మధ్యన ఉండవచ్చునని, తెల్లని చొక్కా ధరించాడని పోలీసులు తెలిపారు. మృతునికి సంబంధించిన ఏలాంటి వివరాలైన తెలిసినవారు తమకు వెంటనే తెలియజేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# అధునాతన 'మెన్ ఆఫ్ ప్లాటినం'



హైదరాబాద్, జూన్ 2024: క్రికెట్ సీజన్ ప్రారంభమైంది. యువతీ యువకులు ఇక ఆ ఫీవర్లోనే ఉంటారు. ఇష్టమైన జట్టుని, ఇష్టమైన ఆటగాడిని సపోర్ట్ చేస్తూ ఆనందిస్తారు. ఇలా ఇష్టమైన జట్టును ఉత్సాహపరుస్తున్నప్పుడు.. 'మెన్ ఆఫ్ ప్లాటినం'తో మీ గేమ్ డే రూపాన్ని అప్‌గ్రేడ్ చేయండి. ప్రపంచంలో అత్యంత విలువైన, అరుదైన లోహాలలో ఇది ఒకటి. ఇది నిజంగా ఎవరికైనా ప్రత్యేకమైన ఎంపిక అవుతుంది.మీరు గ్యాలరీలోని స్టాండ్ నుంచి ఉత్సాహంగా మాట్లాడుతున్నా.. స్నేహితులతో కలిసి గేమ్‌ని వీక్షించినా.. మీ సమీపంలోని స్పోర్ట్స్ బార్‌లో మ్యాచ్‌ని స్క్రీనింగ్‌లో చూసినా.. ప్లాటినం ఆభరణాలు అధునాతనతను అందిస్తాయి. చైన్‌లు, బోల్డ్ రిస్ట్‌వేర్ నుంచి రింగ్‌ల వరకు, ప్లాటినం జ్యువెలరీ మీ రూపాన్ని ఆధునిక సొగసుతో, తక్కువ ఆకర్షణతో నిలబెడతాయి.మెన్ ఆఫ్ ప్లాటినం తాజా సేకరణ పురుషుల ఆభరణాలలో ట్రెండ్ కు అనుగుణంగా నెక్‌వేర్, రిస్ట్‌వేర్, రింగ్‌లలో వివిధ రకాలను అందిస్తుంది. 95 శాతం స్వచ్ఛమైన ప్లాటినంతో రూపొందించబడింది. ప్రతి డిజైన్ వివిధ రకాల డ్రెస్సులతో జత చేయవచ్చు. ప్లాటినం స్వాభావిక లక్షణాలకు అనుగుణంగా, సేకరణలో క్లీన్, బోల్డ్ లైన్‌లు, చిహ్నాలు, అలంకారాలతో ఏరోడైనమిక్ అంశాలు ఉన్నాయి.

ప్లాటినం సహజమైన తెలుపు రంగు ఏ వస్త్రధారణకు అయినా సరిపోతుంది. ఈ ఆభరణాలు ధరించడం అంటే గేమ్ రోజున క్రికెట్ పట్ల మీకున్న అభిరుచిని, శైలిని ప్రతిబింబిస్తూ ఉంటుంది. 'మెన్ ఆఫ్ ప్లాటినం' తాజా సేకరణ దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ జ్యువెలరీ రిటైల్ స్టోర్లలో అందుబాటులో ఉంది. ఈ క్రికెట్ సీజన్‌లో మీకు ఇష్టమైన జట్టు కోసం మీరు ఉత్సాహపరిచేటప్పుడు కచ్చితంగా మిమ్మల్ని ప్రత్యేకంగా నిలబెట్టే కొన్ని ఉన్నాయి.

అధునాతన ప్లాటినం రిస్ట్‌వేర్

మెన్ ఆఫ్ ప్లాటినంతో మీ గేమ్-డేను ప్రత్యేకంగా చేసుకోండి. ప్లాటినం రిస్ట్‌వేర్ మీ స్టైల్‌ను ఎలివేట్ చేస్తుంది. ఇది ఆధునిక సొగసును ఆకర్షణీయమైన శ్రేణిని కలిగి ఉంటుంది. ఇది బోల్డ్, ఆకర్షణ, సొగసైన కఫ్ బ్రాస్‌లెట్‌లు, అధునాతనతను ప్రతిబింబించే చైన్-లింక్డ్ బ్రాస్‌లెట్‌లు, ప్రత్యేక డిజైన్‌లు, ఆకర్షణీయమైన అలంకరణలతో అలంకరించబడిన కడాస్ ఉన్నాయి.

అధునిక ప్లాటినం చైన్స్ ఈ అద్భుతమైన మెన్ ఆఫ్ ప్లాటినం సేకరణ.. ప్లాటినం చెయిన్‌లు బోల్డ్‌గా ఉన్నాయి. క్లీన్ లైన్‌లతో కూడిన మినిమలిస్ట్ చైన్‌ను ఎంచుకున్నా, రోజ్ గోల్డ్ సూచనలు ఉన్న రెండు-టోన్‌ల ఉన్న దానిని ఎంచుకున్నా, ఈ చైన్‌లను మీ జెర్సీలు, పోలో టీలు, డెనిమ్‌లతో ధరించండి. మ్యాచ్ డే ఫ్యాషన్ గేమ్‌కు వెళ్లడం ఖాయం.ప్లాటినం రింగ్స్ - ప్రెసిషన్ క్రాఫ్టెడ్

మెన్ ఆఫ్ ప్లాటినం తాజా సేకరణతో అద్భుతంగా రూపొందించిన రింగ్‌లు ఎంతో స్టైల్ గా ఉంటాయి. ఈ రింగ్స్ ప్రత్యేక వ్యక్తిత్వానికి సరిపోయే విధంగా ఉంటాయి. అందరిని ఆకర్షించే భారీ రింగ్‌లు కలవు. కచ్చితమైన నైపుణ్యంతో అలంకరించిన సిగ్నెట్ రింగ్‌ల క్లాసిక్ సొబగులను ఎంచుకోండి.

విభిన్నంగా ఉండటానికి ధైర్యం చేసే వారి కోసం రంగుల ఎనామెల్‌తో కూడిన రింగ్‌లు కూడా ఉన్నాయి. ఇవి మీ రూపానికి రంగుల పాప్, అవాంట్-గార్డ్ స్టైల్ టచ్‌ను అందిస్తుంది. ఇష్టమైన జట్టు జెర్సీకి సరిపోయే రంగుల రింగ్‌ని ఎంచుకోవడం ద్వారా ఐపీఎల్ గేమ్-డే ఫ్యాషన్‌ను తదుపరి స్థాయికి తీసుకెళ్లండి. మెన్ ఆఫ్ ప్లాటినం రింగ్ కలెక్షన్‌తో.. మీరు ఉత్సాహంగా ఉన్నా, స్నేహితులతో వేడుకలు జరుపుకుంటున్నా మీ వ్యక్తిత్వాన్ని అప్రయత్నంగా వ్యక్తపరచవచ్చు.దయచేసి మరింత సమాచారం కోసం సందర్శించండి

https://menofplatinum.com/

ప్లాటినమ్ గిల్డ్ ఇంటర్నేషనల్ (పీజీఐ) గురించి

ప్లాటినం గిల్డ్ ఇంటర్నేషనల్ (పీజీఐ) అనేది గ్లోబల్ ప్లాటినం ఆభరణాల మార్కెట్‌ను ప్లాటినమ్‌కు కొత్త డిమాండ్ మూలంగా అభివృద్ధి చేయాలనే దృష్టితో మార్కెటింగ్ సంస్థ. ఇది 1975లో చైనా, భారతదేశం, జపాన్, యూఎస్ఏ నాలుగు కీలకమైన ఆభరణాల మార్కెట్‌లలో వినియోగదారులు, వాణిజ్య ముఖ కార్యక్రమాల ద్వారా ప్రపంచ ప్లాటినం ఆభరణాల మార్కెట్‌ను పెంచడానికి అంకితమైన ప్రత్యేక బృందాలతో రూపొందించబడింది. అప్పటి నుంచి ఆభరణాల అభివృద్ధి ఫలితాలను అందించడంలో బలమైన ట్రాక్ రికార్డ్‌ను ప్రదర్శించింది. వివిధ కార్యక్రమాల ద్వారా, నేరుగా వినియోగదారులకు, ఆభరణాల రిటైలర్లు, తయారీదారుల సహకారంతో పీజీఐ మొదట ఆభరణాలలో ప్లాటినం కోసం అవకాశాలను గుర్తించడం ద్వారా వినియోగదారుల ఔన్స్ డిమాండ్‌ను సృష్టిస్తుంది, ఆపై వాటిని భాగస్వాములతో అభివృద్ధి చేస్తుంది. ఇది ఆభరణాలలో ప్లాటినం పట్ల శాశ్వతమైన నిబద్ధతను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. పీజీఐ వినియోగదారుల మార్కెటింగ్ విద్యా కార్యక్రమాలు చక్కటి ఆభరణాలకు విలువైన మెటల్‌గా ప్లాటినం ప్రత్యేక లక్షణాల పట్ల అవగాహన, ప్రశంసలను పెంపొందించడంపై దృష్టి సారించాయి. చైనా, జపాన్‌లోని నాలుగు ప్రధాన ప్లాటినం ఆభరణాల మార్కెట్‌లలో విస్తృతమైన మార్కెటింగ్ కార్యక్రమాలను నిర్వహిస్తున్న సహకార భాగస్వాములతో ప్రపంచవ్యాప్తంగా పీజీఐ పనిచేస్తుంది. యూఎస్ఏ, భారతదేశం ఈ మార్కెట్లు వ్యూహాత్మక ప్రణాళిక, మార్కెటింగ్, రిటైల్, డిజైన్, వ్యాపార అభివృద్ధిలో నిపుణులతో సిబ్బందిని కలిగి ఉంటాయి.పీజీఐకి దక్షిణాఫ్రికాలోని ప్రముఖ ప్లాటినం నిర్మాతలు, ఆభరణాల పరిశ్రమతో సహ నిధుల కార్యక్రమాల ద్వారా నిధులు సమకూరుస్తారు.స్వచ్ఛత హామీ కార్యక్రమం పీజీఐ తన ప్రోగ్రామ్ కింద ప్లాటినం స్వచ్ఛతను నిర్ధారించడానికి ఒక బలమైన ఆడిట్ ప్రోగ్రామ్‌ను అమలు చేయడానికి టీయూవీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌తో భాగస్వామ్యం కలిగి ఉంది. టీయూవీ దేశం మొట్టమొదటి ధృవీకరణ సంస్థలలో ఒకటి. భారతదేశంలో నాణ్యత విప్లవంతో దగ్గరి సంబంధం కలిగి ఉంది. ప్లాటినమ్ గిల్డ్ ఇండియా నాణ్యత హామీ కార్యక్రమం కింద, ప్రతి ఒక్క ఆభరణం 95 శాతం వరకు స్వచ్ఛతను కలిగి ఉంటుంది. ఈ హామీకి రుజువుగా, ప్రతి ముక్కపై 'పీటీ950' స్టాంప్ చేయబడింది. ఇతర ఆభరణాల నుంచి ప్రామాణికమైన ప్లాటినమ్‌ను వేరుచేసే ట్యాంపర్ ప్రూఫ్ నాణ్యత హామీ కార్డ్‌తో వస్తుంది.మీ కోసం ఎంచుకున్న ముక్క వివరణతో పాటు ఆభరణాలపై ప్రత్యేక గుర్తింపు సంఖ్య కూడా ముద్రించి ఉంటుంది. మా నాణ్యత హామీ కార్యక్రమం పారదర్శకతను నిర్ధారించడానికి, వినియోగదారుడు కొనుగోలు చేసే ప్లాటినం అత్యధిక నాణ్యతతో ఉండేలా ఉంది. నిజమైన విలువ అంటే అదే.

సూర్య

మంగళవారం
4 జూన్ 2024

## బ్యాంక్ ఆఫ్ ఇండియా "666 రోజుల ఛాంపియన్ ఫిక్స్‌డ్ డిపాజిట్" పథకాన్ని ప్రారంభించింది





హైదరాబాద్ ,మేజర్ న్యూస్ ప్రతినిధి : బ్యాంక్ ఆఫ్ ఇండియా "666 రోజులు ఛాంపియన్ ఫిక్స్‌డ్ డిపాజిట్" అనే కొత్త పథకాన్ని శనివారం ప్రారంభించింది., ఇది డిపాజిట్లపై 7.30%, 7.95% పి ఎ వరకు చాలా ఆకర్షణీయమైన రాబడిని అందిస్తుంది. సూపర్ సీనియర్ సిటిజన్ల కోసం 666 రోజుల పాటు 2 కోట్ల కంటే తక్కువ డిపాజిట్ మొత్తానికి. బ్యాంక్ ప్రీమియం వడ్డీ రేట్లతో నాన్-కాల్ చేయదగిన డిపాజిట్ పథకాన్ని కూడా ప్రారంభించింది. ఈ పథకం ఒక సంవత్సరం అంతకంటే ఎక్కువ మూడు సంవత్సరాల వ్యవధి వరకు డిపాజిట్ల కోసం. సిజీఏం శారద భూషణ్ రాయ్ ఈ కొత్త సురక్షితమైన పెట్టుబడి పథకాల లో పెట్టుబడి పెట్టవలసిందిగా కస్టమర్‌లు గా ఉన్న సభ్యులను అభ్యర్థించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.ఆర్ రాజగోపాల్, సిజిఎం ఎస్.బి రాయ్ తెలంగాణ జోన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎఫ్జీఏంఓ హైదరాబాద్ తెలంగాణ జోనల్ కార్యాలయం మార్గదర్శకత్వంలో బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ వివిధ కార్యక్రమాలను నిర్వహించింది. అలాగే సిబ్బందితో సమీక్ష సమావేశాలు నిర్వహించారు. సిబ్బందితో ఈడి పి ఆర్ రాజగోపాల్ మంచి లక్ష్యాలను సాధించాలని ఉద్బోధించారు. అతను వివిధ కొత్త పథకాలు ఐటీ,ఎచ్ఆర్ విధానాలలో నవీకరణలను కూడా వివరించాడు. స్థానిక వ్యాపార వర్గాల్లో బ్యాంక్ ఆఫ్ ఇండియా విజిబిలిటీని పెంచేందుకు కృషి చేయాలని సిబ్బందిని ఆయన కోరారు. బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి జోనల్ కార్యాలయంలో ఎమ్ఎస్ ఎంఈ కస్టమర్లతో సమావేశాన్ని నిర్వహించారు. పి ఆర్ రాజగోపాల్, సీజిఎం శారద భూషణ్ రాయ్, జీ ఏం మనోజ్ కుమార్ శ్రీవాస్తవ జడ్ ఎమ్ శిబా ప్రసాద్ బిస్వాల్ వివిధ పథకాల క్రింద వారి కొత్త వ్యాపార అవసరాల కోసం కాబోయే కస్టమర్లతో చర్చలు జరిపారు. అనంతరం, లక్డీకాపుల్‌లోని ఎఫ్టీసీసీఐ లో క్రెడిట్ ఔట్‌రీచ్ ప్రోగ్రామ్ నిర్వహించబడింది. బ్యాంక్ సిబ్బంది వివిధ ఎస్ఎమ్ఈ బ్యాంక్ యొక్క రిటైల్ ఉత్పత్తుల గురించి కస్టమర్‌లకు అప్‌డేట్ చేశారు. ఈ కార్యక్రమంలో,బ్యాంక్ ఆఫ్ ఇండియా రిటైల్, ఎస్ఎమ్ఈ అగ్రి విభాగాల క్రింద 127 కోట్ల మేరకు రుణాలను మంజూరు చేసింది. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పిఆర్ రాజగోపాల్ 30 మందికి పైగా వినియోగదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. అంతకు ముందు మే 31న తెలంగాణలో బ్యాంక్ ఆఫ్ ఇండియా వనరులకు ఎక్కువగా సహకరిస్తున్న తమ డిపాజిట్ కస్టమర్ లతో బ్యాంక్ ఆఫ్ ఇండియా సమావేశం నిర్వహించింది. ప్రధాన కార్యాలయంలో చీఫ్ జనరల్ మేనేజర్ శారద భూషణ్ రాయ్ సమావేశానికి అధ్యక్షత వహించారు. చాలా కాలం నుండి బ్యాంక్ ఆఫ్ ఇండియాతో అనుబంధం ఉన్న 30 మంది కన్న ఎక్కువ మంది కస్టమర్‌లను ఈ కార్యక్రమంలో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జీఎం మనోజ్ కుమార్ శ్రీవాస్తవ, జోనల్ మేనేజర్ శిబా ప్రసాద్ బిస్వాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా,సీజీఎం శారద భూషణ్ రాయ్ కస్టమర్‌ల తమ నిరంతర ప్రోత్సాహానికి ధన్యవాదాలు తెలిపారు. బ్యాంక్ ఆఫ్ ఇండియా తన కస్టమర్‌లకు మెరుగైన సేవలను అందించడానికి నిరంతరం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. సిజీఏం మాట్లాడుతూ, తెలంగాణలో బ్యాంక్ తన శాఖల విస్తరణను ప్రారంభించిందని తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కొత్త శాఖలను ప్రారంభించడం ప్రారంభించిందని తెలిపారు.

## చేవెళ్ళ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జి. రంజిత్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలవడం ఖాయం-మాణిక్‌రావు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జి. రంజిత్‌రెడ్డి మరోసారి భారీ మెజారిటీతో విజయం సాధించడం తథ్యమని టి.పి.సి.సి. సీనియర్ నాయకుడు పి. మాణిక్‌రావు జోస్యం పలికారు. మంగళవారం జరిగే ఎన్నికల కౌంటింగ్‌లో భాగంగా చేవెళ్ళ పార్లమెంట్ నియో జకవర్గంనుంచి మరోసారి రంజి త్‌రెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించి, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఏగురవేయడం ఖాయమని ఆయన చెప్పారు. చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గంలో ఆయన చేపట్టిన పలు అభివృద్ధి పనులు,స్థానిక సమస్యలను ఏప్పటికప్పుడు తెలుసుకుని, వాటి పరిష్కారానికి ఎంతో పాటుపడినందున,స్థానిక ప్రజలు మరోసారి రంజిత్‌రెడ్డికే పట్టంకట్టేందుకు ఎన్నికల్లో ఎంతో ఆసక్తిని కనబర్చారని ఆయన గుర్తు చేశారు. చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయానికి తిరుగులేదని, ఈసారికూడ భారీ మెజారిటీతో రంజిత్‌రెడ్డి గెలుపొందదడం ఖాయమని మాణిక్‌రావు జోస్యం పలికారు.



కాప్రా, మేజర్ న్యూస్.. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల ముగింపులో భాగంగా రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం సోమవారం డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్లో రౌండ్ బిల్డింగ్ వద్ద ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ద్వారా పార్టీ జెండా ఆవిష్కరించారు.అనంతరం మాజీ మంత్రి హరీష్ రావు గ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేయడం చేశారు . ఈ కార్యక్రమంలో హెచ్ బి కాలనీ కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, జి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కాసం మైపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్దాపురం కుమారస్వామి, బేతాళ బాలరాజు, షేర్ మణెమ్మ, శిరీష రెడ్డి, లక్ష్మి నారాయణ, సింగారపు మనమ్మ, మురళి పంతులు, రహీమ్, గుమ్మడి రాజయ్య, సింగారపు రాజు, మాట్లగిరి, రాజిరెడ్డి, పిట్టల రాజు, శివదేవ చారి, దేవి రాజు, సత్యనారాయణ, రామ్ భద్రయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టి.డి.పి. కూటమి విజయదుంధుభిని మ్రోగించడం ఖాయం : సి.ఆర్.స్వరూపారాణి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సైకో జగన్ ప్రభుత్వానికి సమాధి చేసేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు మూకుమ్మడిగా, ఎంతో ఉత్సాహంతో ఈసారి జరిగిన సాధారణ అసెంబ్లీ,లోక్‌సభ ఏన్నికల్లో టి.డి.పి. కూటమికే తమ విలువైన ఓటును వేశారని, అందుకే ఏ.పి.లో వై.సి.పి. పార్టీ ఖాళీ అయి,టి.డి.పి. కూటమి భారీ మెజారిటీతో విజయదుంధుభిని మ్రోగించడం ఖాయమని టి.డి.పి. గ్రేటర్ మహిళా విభాగం సీనియర్ నాయకురాలు, సంఘ సేవకురాలు సి.ఆర్. స్వరూపారాణి జోస్యం పలికారు. సోమవారం విజయనగర్‌కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సి.ఆర్. స్వరూపారాణి మాట్లాడుతూ ఏ.పి.లో వై.ఎస్.జగన్ పాలన రాక్షస,నియంత పాలనను గుర్తుకు తెచ్చిందని, మంగళవారం జరిగే ఏన్నికల ఫలితాల వెల్లడిలో వై.సి.పి. పార్టీ ఫ్యాన్ ముక్కలు,ముక్కలు కావడం తథ్యమని ఆమె జోస్యం పలికారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు సైకో జగన్ పాలనను అంతం చేసేందుకే కట్టుకోవడమేగాక, ప్రభుత్వ ఉద్యోగులు,అధికారులుసైతం పోస్టల్ బ్యాలెట్‌లో టి.డి.పి. కూటమివైపే ఏక్కువగా మొగ్గుచూపారని ఆమె తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త ఏర్పడేది టి.డి.పి. కూటమి ప్రభుత్వమని, నూతన రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు పదవీ ప్రమాణం చేయడం ఖాయమని ఆమె చెప్పారు. మే,13వ తేదిన జరిగిన ఏన్నికల్లో వై.సి.పి. నేతలు,కార్యకర్తలు పోలింగ్ కేంద్రాల్లోకి గూండాల్లాగావెళ్ళి రిగ్గింగ్‌కు పాల్పడ్డారని,వై.సి.పి. ఆగడాలను అంతం చేసేందుకు రాష్ట్ర ప్రజలు స్వచ్ఛంధంగా ముందుకువచ్చి,ఈసారి టి.డి.పి. కూటమికే ఓటు వేశారని,అందుకు ఏ.పి.లో టి.డి.పి. కూటమి రాజకీయ సునామిని సృష్టిస్తుందని ఆమె ధీమాను వ్యక్తం చేశారు. సైకో జగన్ ఈ.వి.ఎం. మిషన్లను ఏమాత్రం ట్యాపరింగ్ చేసినా,ప్రజలందరు తిరుగుబాటుచేస్తారని ఆమె హెచ్చరించారు.

## ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ మేనేజింగ్ కమిటీ ఎన్నిక

### చైర్‌పర్సన్‌గా లావణ్య కందూరి









హైదరాబాద్, జూన్ 2024: ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ కొత్త మేనేజింగ్ కమిటీ ఎన్నికైంది. ఈ కమిటీ చైర్‌పర్సన్‌గా సీఎంఏ లావణ్య కందూరి ఎన్నికయ్యారు. వైఎస్ చైర్మన్‌గా వెంకట రామ్ బాబు, సెక్రటరీగా సీఎంఏ ఖాజా జలాలుద్దీన్, సీఎంఏ కోశాధికారిగా కీర్తి అగర్వాల్ ఎన్నికయ్యారు. సభ్యులుగా సీఎంఏ హిమ విద్యా సనగవరపు, సీఎంఏ మునసునూరి బాల కృష్ణ, సీఎంఏ ఎల్ఎన్ శృతి కనిగల్పుల, సీఎంఏ ఎన్ గణేష్, సీఎంఏ ఈవీ ఉషా రాణి ఎన్నికయ్యారు. ఈ మేనేజింగ్ కమిటీ 2024-2025 సంవత్సరానికి ఎన్నికైంది.ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ మేనేజింగ్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన లావణ్య కందూరి ఇన్‌స్టిట్యూట్‌లో సహ సభ్యురాలు. ఆమెకు కార్పొరేట్ రంగం లోనూ అకడమిక్ లోనూ ఇరవై ఏళ్ల అనుభవం ఉంది. ఆమె మాన్సన్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, స్కూల్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ చైర్‌పర్సన్, డీన్ గా వ్యవహరిస్తున్నారు.

కాప్రా, మేజర్ న్యూస్.. చౌక ధరలకు లభించే జనరిక్ మందులపై ప్రజలకు అవగాహన లేకపోవడంతో బ్రాం డెండ్ పేరిట మెడికల్ షాపుల నిర్వాహకులు రోగులను బాగేస్తున్నారని జెనియా హాస్పిటల్ సీఈఓ కె.ఎన్.ప్రసాద్, డాక్టర్ ఆర్ కృష్ణ రావు లు అన్నారు. అయ్యప్ప స్వామి గుడి ఎదురుగా శ్రీ శివ మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ ప్రొపోర్టర్ సామాజిక సాంబశివరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన. మెడికల్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమం పాల్గొన్న..ముఖ్య అతిథులు డాక్టర్ ఆర్ కృష్ణ రావు, కె ఎన్. ప్రసాద్ లు మాట్లాడుతూ.. మెడికల్ దుకాణాల్లో విధిగా మందుల ధరల సూచించే పట్టికను ఏర్పాటు చేయాల్సి ఉండగా, ఎక్కడా కనిపించడం లేదని అన్నారు.





కాప్రా,మేజర్ న్యూస్.. చర్లపల్లి డివిజన్: డిసి కాలనీలో డ్రైనేజీ పైప్ లైన్ ను కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ సోమవారం జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలించారు..పైన ఉన్న కాలనీల నుంచి వరద ప్రవాహం పెరడగడంతో తరచూ సమస్య వస్తుందని గుర్తించారు.మొన్న వచ్చిన వర్షానికి మరల డ్రైనేజీ పొంగి స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని తెలియడంతో పెద్ద పైప్ లైన్ అమర్చాలని కార్పొరేటర్ అధికారులకు,సిబ్బందికి సూచించారు.ఎలక్షన్ కోడ్ ముగియగానే మొదటగా పనులు చేస్తామని,ప్రస్తుతానికి ప్రత్యామ్నాయ పనులు చేపడతామని కాలని వాసులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఏఈ. సందీప్ సైట్ ఇంజనీర్ ప్రశాంత్. భరత్. డివిజన్ నాయకులు ప్రభు గౌడ్, కాలనీ వాసులు ఉమామహేశ్వర్, వెంకట్ రెడ్డి, అంబదాస్, కుమార్, అలివేలు, సరస్వతి, రత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఉరితాడుగా మారిన ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను వెంటనే రద్దు చేయాలి

## -బాధిత రైతాంగ పోరాట వేదిక కన్వీనర్, న్యాయవాది తన్నీరు వెంకటేశ్వర్లు డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దేశవ్యాప్త బాధిత రైతాంగం , అమరావతి రైతాంగం పై జరుగుతున్న అంతులేని దాడులను తిప్పికొడుతూ వారికి ఉరితాడుగా మారిన ల్యాండ్ టైటిల్ యాక్టును వెంటనే రద్దు చేయాలని బాధిత రైతాంగ పోరాట వేదిక కన్వీనర్ తన్నీరు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్లో న్యాయవాదులు పాండురంగారావు, కృష్ణ స్వరూప్, బౌద్ధ భిక్షువులు బౌద్ధ హీన్ తదితరులతో కలిసి ఆయన మాట్లాడారు... అమరావతి రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలి, బాధిత రైతుల మరణాలపై కేంద్రం సిబిఐ విచారణ చేసి చనిపోయిన కుటుంబాలకు రూ. 50 లక్షల నష్టపరిహారం ఇప్పించాలి, కేంద్ర హెూం మంత్రి తక్షణమే కమిషన్ వేసి అమరావతి కట్టడాలపై, రైతులపై జరుగుతున్న దౌర్జన్యాలపై న్యాయ విచారణ జరిపించాలి, అమరావతి రైతులకు తక్షణమే కవులు చెల్లించి అసైన్మెంట్ రైతులను ఆదుకోవాలి, పోలవరం ప్రాజెక్టును తక్షణమే పూర్తి చేయాలి, బాధిత రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి, ఆంధ్రాలో కలిపిన తెలంగాణ మండలాల వారికి విద్య వైద్యం ఉపాధి అవకాశం కల్పించాలి, ఫ్యాన్ పిక్ భూములు రైతులకు తిరిగి ఇవ్వాలి, అటవీ భూమి పేరిట ఖాళీ చేస్తున్న భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలి, తెలంగాణలో సీతారాం ప్రాజెక్టు, చందనవల్లి, మేడిగడ్డ ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన బాధితులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం రావాల్సిన సొమ్మును చెల్లించాలి, కరోనా బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి, ఆవులు గేదెలను బ్రతికించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆయా రాష్ట్రాలలో వేల ఎకరాల భూములను కేటాయించాలి, సేంద్రియ ఎరువుల ద్వారా ఆహారం విషతుల్యం కాకుండా ప్రజల ఆరోగ్యం కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజంపేట్ మేజర్ న్యూస్ : ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుప రచడంతో పాటు వారి సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని వివిధ డివిజన్ల ప్రజలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి వారి వారి సమస్యలను తెలియజేయడం జరిగింది. దానికి సానుకూలంగా స్పందించిన కే.ఎస్.ఆర్ ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు ప్రజా సంక్షేమమే తమ ధ్యేయమని, దానికోసం తానెప్పుడూ ముందుంటానని అన్నారు. ప్రజలు తమ సమస్యలు ఏవైనా తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు.

# మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ముగింపు వేడుకలు







దుండిగల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా కార్యాలయాంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జాతీయ జెండాను బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ఏర్పాటుకు ముందు, తెలంగాణ ఏర్పాడిన అనంతరం పరిస్థితులను వీడియో ఆధారంగా ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా శంభీపూర్ రాజు మాట్లాడుతూ ఏ రాష్ట్రం కోసమైతే ప్రాణత్యాగాలు, ఉద్యమాలు జరిగాయో అవన్నీ ఫలించి దశాబ్దకాలంలోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అద్భుతమైన ప్రగతి సాధించిందన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చింది కేసీఆర్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పోరేటర్లు, కౌన్సిలర్స్, డిప్యూటీ మేయర్, పాక్స్ చైర్మన్, డివిజన్ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జెడ్‌పి రోడ్లో నూతనంగా వైభవ్ కిచెన్ రెస్టారెంట్ ప్రారంభం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: హస్తినపురం డివిజన్ పరిధిలోని జెడ్.పీ.రోడ్డు ప్రధాన రహదారిపై నూతనంగా నెలకొల్పిన వైభవ్ కిచెన్ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో యువత ఆహారం విషయంలో విన్నూతంగా ఆలోచించడం జరుగుతుంది అని ,వారి ఆలోచనలు తగ్గట్లుగా వారికి రుచికరమైన ఆహారం అందించాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గజ్జల మధుసూదన్ రెడ్డి,నిర్వాహకులు అనంత్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి,వెంకటేశ్వరరెడ్డి,తిరుమల రెడ్డి మరియు డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు సత్యంచారి,రఘుమరెడ్డి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 7 నుంచి 9వ తేదీ వరకు..

# హైదరాబాద్ జ్యువెలరీ పెరల్, జెమ్ ఫెయిర్ ఎగ్జిబిషన్




హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశంలో ఇన్‌ఫార్మా మార్కెట్స్ ఆధ్వర్యంలో 'హైదరాబాద్ జ్యువెలరీ పెరల్, జెమ్ ఫెయిర్' (హెచ్జేఎఫ్) ఎగ్జిబిషన్ హైదరాబాద్ హైటెక్స్ లో ఈనెల 7 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఇన్‌ఫార్మా మార్కెట్స్ మేనేజింగ్ డైరెక్టర్ యోగేష్ ముద్రాస్ తెలిపారు. ఇది 16వ ఎడిషన్ అన్నారు. ఇది ఆభరణాల పరిశ్రమలో దక్షిణ భారతదేశంలో వృద్ధిని ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. 2023లో భారతీయ రత్నాలు, ఆభరణాల మార్కెట్ విలువ యూఎస్డీ 43.71 బిలియన్లుగా ఉందన్నారు. 2024 నుంచి 2030 వరకు 17.35 శాతం సీఏజీఆర్ అంచనా వేయబడిందన్నారు. ఇది యూఎస్డీ 133.96 బిలియన్లకు చేరుకుందన్నారు. ఈ ఎగ్జిబిషన్ 700 పైగా బ్రాండ్‌లు, రెండు లక్షలకు పైగా డిజైన్‌లు, కలెక్షన్‌లు, తాజా ట్రెండ్‌లను ప్రదర్శించే 350 పైగా ఎగ్జిబిటర్‌లను కలిగి ఉంటుందన్నారు. ఈ మూడు రోజుల ఎగ్జిబిషన్ ఎనిమిది వేల మందికి పైగా వ్యాపార సందర్శకులను ఆకర్షిస్తుందన్నారు. అభయ్ పెరల్స్, చింతామణి గోల్డ్, దంతరా జ్యువెలర్స్, కంచన్ జ్యువెల్స్, వీఎస్ గోల్డ్ ఎన్నో ప్రదర్శనకారులలో కొందరన్నారు. ఈ రంగంలో 100 శాతం ఎఫ్‌డీఐని అనుమతించడం, పాలిష్ చేసిన వజ్రాలు, రంగుల రత్నాలపై కస్టమ్స్ సుంకాన్ని తగ్గించడం తదితర చర్యలు ఈ నిబద్ధతను తెలియజేస్తున్నాయని తెలిపారు.

## మేసన్ మీట్ ద్వారా 14,000 మేస్త్రీలకు శిక్షణ ఇచ్చిన కామధేను లిమిటెడ్

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః తన 'మేసన్ మీట్' కార్యక్రమం ద్వారా గత ఏడాది కాలంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో 14,000కు పైగా మేస్త్రీలకు శిక్షణ ఇచ్చినట్లు రిటైల్‌లో బ్రాండెడ్ టిఎంటి బార్‌ల తయారీ, విక్రయాల్లో భారతదేశపు అతి పెద్ద తయారీదారు, విక్రయదారు అయిన కామధేను లిమిటెడ్ సగర్వంగా ప్రకటించింది. దేశంలో సురక్షితమైన నిర్మాణా న్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఈ కార్యక్రమం రూపొందించబడింది. సంస్థ ఈ ప్రాంతంలో ప్రతి నెలా 70–75 మందితో కూడిన సమూహాలుగా నిర్మాణ కార్మికులతో క్రమం తప్పకుండా సంభా షిస్తోంది. ఇటువంటి కార్యక్రమాల ద్వారా, నిర్మాణ, తాపీపనిలో నిమగ్నమైన వారికి నిర్మాణ రంగంపై తాజా సమాచారా న్ని కంపెనీ అందజేస్తోంది. కామధేను మీట్‌ని మరింత ఇంటరాక్టివ్‌గా చేసేందుకు, దీనిలో పాల్గొనే వారిని ఉత్తేజ పరిచేలా చేయడానికి ప్రత్యేకంగా రూపొందించిన చలనచిత్రాన్ని కూడా ప్రదర్శిస్తోంది. నిర్మాణంలో ఉక్కు వినియోగం గురించి అవగాహన కల్పించడంతో పాటు, మేస్త్రీలకు కంపెనీ తదుపరి తరం ఇంటర్‌లాక్ స్టీల్ 'కామధేను నెక్స్ట్' వంటి వినూత్న ఉత్పత్తుల గురించి కూడా సవివరమైన సమాచారం అందించబడుతుంది. ఈ కార్యక్రమానికి తాపీ మేస్త్రీ సమాజం నుంచి అపూర్వ స్పందన లభిస్తోంది. కామధేను లిమిటెడ్ డైరెక్టర్ సునీల్ అగర్వాల్ మాట్లాడుతూ, "గత సంవత్సరంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో 14,000 మంది మేస్త్రీలకు శిక్షణనిచ్చిన మాసన్ మీట్ కార్యక్రమం విజయాన్ని పంచుకోవడానికి మేం సంతోషిస్తున్నాం. మేస్త్రీలను సరికొత్త నిర్మాణ పరిజ్ఞానంతో సన్నద్ధం చేయడం, కామధేను నెక్స్ట్ వంటి అధిక నాణ్యత ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్స హించడం భారతదేశంలో సురక్షితమైన, మరింత సుస్థిరమైన నిర్మాణ పద్ధతులను వినియోగించే దిశగా కీలకమైన దశ. మేం నిరంతర అభ్యాసాన్ని ప్రోత్సహించాలని విశ్వసిస్తున్నాం. మేసన్ కమ్యూనిటీ నుంచి అందుతున్న ఉత్సాహ భరిత మైన స్పందనను అభినందిస్తున్నాం. ఈ కార్యక్రమాన్ని విస్తరించేందుకు, నిర్మాణ పర్యావరణ వ్యవస్థ మొత్తం అభివృద్ధికి తోడ్పడేందుకు మేం ఎదురుచూస్తున్నాం" అని అన్నారు. నిర్మాణ భద్రత, నిర్మాణంలోని ఇతర ముఖ్య అంశాలపై సమగ్ర అవగాహనతో మేస్త్రీలకు నైపుణ్యం అందించేలా, వారిని సన్నద్ధం చేసే లక్ష్యంతో 2009లో మేసన్ మీట్ కార్యక్రమం ప్రారంభించబడింది. నిర్మాణ పర్యావరణ వ్యవస్థకు ప్రయోజనం చేకూర్చుడం, నైపుణ్యం లేని శ్రామికులకు నైపుణ్యాలను అందించడం కామధేను లక్ష్యం. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు, భారతదేశంలోని వివిధ రాష్ట్రాలలో సంస్థ ప్రతి నెలా దశలవారీగా ఇటువంటి సమావేశాలను నిర్వహిస్తోంది.

# గీతం అధ్యాపకుడికి 'ఇన్నోవేటివ్ ప్రొఫెసర్ ఆఫ్ ది ఇయర్-2024' అవార్డు



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి :హైదరబాద్ లోని గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగంలో అసోసి యేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ ఎండీ. అక్తర్ ఖాన్ని న్యూఢిల్లీలోని ఇండియన్ ఐకాన్ అవార్డ్స్ (ఎంఎస్ఎంఈ సంస్థ) ప్రతిష్టాత్మకమైన 'ఇన్నోవేటివ్ ప్రొపె సర్ ఆఫ్ ది ఇయన్-2024 అవార్డు' తో సత్కరించింది. ఈ విషయాన్ని ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ వి. హిమబిందు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఈ గుర్తింపు ఏరోస్పేస్ ఇంజనీరింగ్ రంగంలో డాక్టర్ ఖాన్ వినూత్న పరిశోధనకు నిదర్శనమన్నారు.. ముఖ్యంగా డ్రోన్లు, మానవ రహిత వైమానిక వాహనాల (యూఏవీ) కోసం శబ్దం లేని ప్రొపెల్లర్లు, ఫ్లెక్సిబుల్ ఏరో-వింగ్ నిర్మాణాలను అభివృద్ధి చేయడంలో ఆయన అద్భుత పనితీరును గుర్తించి ఇచ్చినట్టు తెలిపారు. అక్తర్ ఖాన్ రూపొందించిన ప్రత్యేకమైన్ద డిజెన్ డ్రోన్ ప్రొఫెల్లర్ శబ్దాన్ని గణనీయంగా తగ్గించి, డ్రోన్ల ఏరోడైనమిక్ పనితీరును మెరుగుపరచినట్టు వివరించారు. ప్రతిష్ఠాత్మక అవార్డును పొందిన అక్తర్ ఖాన్ను గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ అండ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.రానుశాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్. ఎన్.సీతారామయ్య తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### ఘనంగా వీఎన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ 30వ వార్షికోత్సవ వేడుకలు



తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (జూన్ 03) : చిన్నారులు శారీరక, మానసిక ధృఢత్వం సాధించి, చదువులోనూ విశేషంగా రాణించాలని ప్రముఖ సినీ నటుడు, మార్షల్ ఆర్ట్స్ నిపుణుడు సుమన్ పేర్కొన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని వీఎన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ 30వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని రొక్కం సత్తిరెడ్డి గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు. మలేషియా, గోవాలో జరిగిన ప్రపంచ కరాటే ఛాంపియన్షిప్ లో పతకాలు సాధించిన క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. అదే విధంగా వీఎన్ అకాడమీ సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సుమన్ మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా దిగ్విజయంగా అకాడమిని నిర్వహించి వందలాదిమంది చిన్నారులకు ధైర్యం, ఆత్మ విశ్వసాన్ని, శారీరక ధృఢత్వం అందించినందుకు సంస్థ అధిపతి నరేందర్ ను ప్రత్యేకంగా అభినందించారు. కరాటే శిక్షణ ద్వారా జీవితంలో ఎటువంటి సమస్యనైనా తట్టుకొనే శక్తి చిన్నారులకు వస్తుందన్నారు. అలాగే మన విద్యార్థులు బంగారు, సిల్వర్‌తో పాటు ఇతర పథకాలు సాధించడం గర్వకారణమన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలని, ఆటలతో పాటు, చదువులోనూ ఉన్నతస్థానంలో ఉండాలని సూచించారు. శారీరక, మానసిక ధృడత్వానికి కరాటే దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఎన్ అకాడమీ చైర్మన్ నరేందర్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి, టీపీసీసీ కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్, జొన్నాడ వెంకటరెడ్డి, సీనియర్ మాస్టర్లు ఎం.నర్సింగ్, కె.గణేష్, కె.సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని మాజీ ఎంపీ మల్లు రవికి వినతి




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 03 )ఆమనగల్ పట్టణంలోని హైదరాబాద్ – శ్రీశైలం జాతీయ రహదారి కిరువైపులా ప్రభుత్వ ఖాళీ స్థలంలో తమకు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి జీవన ఉపాధి కల్పించాలని కోరుతూ చిరు వ్యాపారస్తులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వసుపుల జంగయ్య ఆధ్వర్యంలో .నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిరు వ్యాపారులకు నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి సహకరించాలని ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని వారుసూచించారు. షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికిసహకరించాలని వారుకోరారు. ఈ కార్యక్రమంలో చిరు వ్యాపారులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ కేంద్రాల వద్ద అవసరమైతే ట్రాఫిక్ మళ్లింపు

## వాహనదార్లు వాటిని గుర్తించాలి

## హైదరాబాద్ నగర ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్

చార్మినార్, మేజర్ న్యూస్:దేశ సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలున్న ప్రదేశాలలో అవసరాల రీత్యా ట్రాఫిక్ ను ఇతర రూట్ లలో మళ్లించే అవకాశాలున్నాయని హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ వెల్లడించారు. క్రింది స్థలాలు కేటాయించబడ్డాయి. కౌంటింగ్ కేంద్రాల సమీపంలోని రోడ్లపై ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటుంది, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ట్రాఫిక్‌ను కాసేపు అవసరాన్ని బట్టి మళ్లిస్తారు. అదే విధంగా కౌంటింగ్ కేంద్రాలకు వచ్చే వ్యక్తులు తమ వాహనాలను నిర్దిష్ట ప్రదేశాల్లో మాత్రమే పార్క్ చేయాలని కోరారు. ఎక్కడైనా ట్రాఫిక్‌ని మళ్లిస్తే హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల ట్విట్టర్ %ఉ% ఫేస్‌బుక్, ట్రాఫిక్ లైవ్ యాప్, ఎఫ్ఎం రేడియో ద్వారా సమాచారం అందజేయనున్నట్లు హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ వెల్లడించారు. సాధారణ ప్రజలు కౌంటింగ్ కేంద్రాలను గమనించి, వారి గమ్యస్థానానికి చేరుకోవడానికి ట్రాఫిక్ పోలీసులకు సహకరించేలా రోడ్డు మార్గాన్ని ఎంచుకోవాలని కోరారు.

# పాలమూరులో 30వేల పైచిలుకు మెజార్టీతో డి.కె అరుణమ్మ విజయం ఖాయం

### -బిజెపి సీనియర్ నాయకులు మల్ రెడ్డి మహేందర్ రెడ్డి



కొత్తూర్, మేజర్ న్యూస్ ( జూన్ 03): మహబూబ్ నగర్ లోక్ సభ స్థానం ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని డి.కె అరుణమ్మ 30వేల ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించడం ఖాయమని కొత్తూర్ మండల బిజెపి సీనియర్ నేత మల్ రెడ్డి మహేందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలంతా గతంలో డి.కె. అరుణమ్మ మంత్రిగా, శాసనసభ్యురాలిగా చేసిన అభివృద్ధితో పాటు కేంద్రంలో ప్రధాని నరేంద్రమోది ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపి కి మద్దతిచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. కొత్తూర్ మండల కేంద్రంలో సోమవారం మహేందర్ రెడ్డి మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ మంగళవారం వెలువడనున్న పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో మహబూబ్ నగర్ స్థానం బిజెపి కైవసం కానున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు.

### కట్ట మరమ్మత్తులు చేపట్టేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు

### మున్సిపల్ కమిషనర్ ఎన్. వసంత





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 03 )ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఆమనగల్ పట్టణంలోని పలు కాలనీలలో భూగర్భ డ్రైనేజీలు నిండిపోయి పొంగిపొర్లుతున్నాయి విషయం తెలుసుకున్న ఆమనగల్ మున్సిపల్ కమిషనర్ ఎన్. వసంత, మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, కౌన్సిలర్లతో కలిసి పట్టణంలోని పలు వార్డులలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా సురసముద్రం చెరువు సమీపంలో ఉన్న వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిండుకుపోవడంతో మున్సిపల్ కార్మికుల చేత శుభ్రం చేయించారు. అదేవిధంగా రాత్రి కురిసిన భారీ వర్షానికి సురసముద్రం చెరువు కట్ట కొంత భాగం ధ్వంసం అయింది.. ఈ సందర్భంగా మైనర్ ఇరిగేషన్ ఏఈ తిరుపతయ్య తో కలిసి సురసముద్రం చెరువును పరిశీలించారు. అనంతరం వెంటనే కట్టమరమ్మత్తులు చేయించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. ఆమె వెంట కౌన్సిలర్ విజయకృష్ణ, గోరటి జ్యోతి నరసింహ ఉన్నారు.

# వెన్నమనేని విష్ణు రావుకు సేవా రత్న అవార్డ్



ఆల్వాలమేజర్ న్యూస్ : వాగ్మీక ఫౌండేషన్ వ్యవస్థాపకులు వెన్నమనేని విష్ణు రావు మహేశ్వరం ఎమ్ ఎల్. ఏ., సబితా ఇంద్ర రెడ్డి మాతృదే వోభవ అనాథ ఆశ్రమం చేతుల మీదుగా గత 5 సంవత్సరాలుగా సామాజిక కార్యక్రమాలు చేస్తూ ఉత్తమ తెలంగాణా సేవా రత్న అవార్డ్ 2024 అందుకున్నారు.

### నిత్య వ్యాయామం, యోగ ద్వారానే మంచి ఆరోగ్యం

### వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరు రోజులో ఒక గంట యోగా కోసం కేటాయించాలని తద్వారా తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి సూచించారు. వ్యాయామం దిన చర్యలో భాగం చేసుకోవాలన్నారు. వనస్థలిపురంలోని ఆచార్య జయశంకర్ పార్క్‌లో భారతీయ యోగా సంస్థాన్ ఆధ్వర్యంలో నిరంతర ఉచిత యోగ శిక్షణ కేంద్రాన్ని సోమవారం కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు సుధాకర్‌రెడ్డి, కిరణ్, గణేష్, సంస్థాన్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, సెక్రటరీ ఆర్.యాదగిరి పాల్గొన్నారు.

ఫోటోరైటప్ః3 వి పురం-2 యోగా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్.....

### వివేకానంద కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

### విద్యుత్, రోడ్ల సమస్యలను వివరించిన కాలనీ వాసులు

### త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తానన్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద కాలనీ వాసుల కోరిక మేరకు కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సోమవారం కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు విద్యుత్, రోడ్ల సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను సావధానంగా విన్న కార్పొరేటర్ రాబోయే రోజుల్లో కాలనీలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కార్పొరేటర్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వెంకటాచలం, కాలనీ సభ్యులు విక్రమ్, మహిళా నాయకురాలు భ్రమరాంబ, పార్టీ నాయకులు ముత్యాలు, రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధితో ఉన్నతులుగా ఎదగాలి

### రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా, స్వయం ఉపాధిని ఎంచుకోవడం ద్వారా వ్యాపార రంగంలో రాణించాలని నమ్మకంతో మంచి వ్యాపారం సాగుతుందని ఆ దిశగా యువత ముందుకు సాగాలని తద్వారా సమాజంలో ఉన్నతులుగా ఎదగాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గం బిఎన్‌రెడ్డినగర్‌లో రాగుగుప్తా నూతనంగా ఏర్పాటు చేసిన సాయి బాలాజీ గ్రూప్ రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని మల్‌రెడ్డి రాంరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ నమ్మకంతో వ్యాపారం చేయడం ద్వారా వినియోగదారుల మన్ననలు పొందాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. కార్యక్రమంలో నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, అమరవాది లక్ష్మీనారాయణ, మల్‌రెడ్డి యాదిరెడ్డి, పన్యాల జైపాల్‌రెడ్డి, శివలింగం తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్య సంరక్షణలో పీడియాట్రిక్ ఇన్‌టెన్సివ్ కేర్ యూనిట్లు

**పిల్లలలో తీవ్రమైన, ఇబ్బందికరమైన పరిస్థితులను నిర్వహించడానికి తగిన శిక్షణ పొందిన ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ నిపుణులతో కూడిన సిబ్బందిని కలిగి ఉంటుంది**

**డాక్టర్ ఫర్హాన్ ఎఆర్ షేక్, పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ విభాగం అధిపతి, రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్, బంజారాహిల్స్, హైదరాబాద్**

హైదరాబాద్, మేజర్‌న్యూస్: సామాన్య ప్రజలు ఇంకా సరిగా అర్థం చేసుకోలేనప్పటికీ భారతదేశంలోని ఆరోగ్య సంరక్షణలో కీలకమైన అంశంగా నిలుస్తున్న పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్లు (లు) డాక్టర్ ఫర్హాన్ ఎఆర్ షేక్, పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ విభాగం అధిపతి, రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్, బంజారాహిల్స్, హైదరాబాద్ ఊహించని విధంగా అలాంటి సేవలను తాము కోరుకోవాల్సి రావడం చేత, తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులలో తీవ్రస్థాయి ఆందోళన, ఒత్తిడికి కారణం అవుతుంది. బాల్యం నుండి యుక్తవయస్సు వరకు తీవ్రమైన అనారోగ్యంతో బాధ పడుతున్న, కొన్ని ప్రాణాంతక వైద్య పరిస్థితులతో ఇబ్బంది పడుతున్న పిల్లలకు ఉన్నత స్థాయి వైద్య సంరక్షణను అందించడానికి ప్రత్యేకంగా పిఐసియులు రూపొందించబడ్డాయి. పిఐసియుని అర్థం చేసుకోవడం ఒక పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ ఒక సాధారణ ఆసుపత్రి వార్డ్ కంటే చాలా ప్రత్యేకమైనది. ఇది అత్యాధునిక వైద్య సాంకేతికతను కలిగి ఉంటుంది. పిల్లలలో తీవ్రమైన, ఇబ్బందికరమైన పరిస్థితులను నిర్వహించడానికి తగిన శిక్షణ పొందిన ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ నిపుణులతో కూడిన సిబ్బందిని కలిగి ఉంటుంది. ఒక పిఐసియులో మెకానికల్ వెంటిలేటర్లు, అధునాతన పర్యవేక్షణ పరికరాలు (కార్డియాక్ మానిటర్లు మొదలైనవి), విఫలమైన మూత్రపిండాలు లేదా కాలేయ పనితీరు మెరుగుపరచడంలో తోడ్పడే ప్రత్యేక పరికరాలతో సహా సంక్లిష్టమైన వైద్య పరికరాలు సైతం ఉంటాయి. ఈ యూనిట్లు తీవ్రమైన శ్వాసకోశ బాధ, తీవ్రమైన నరాల సంబంధిత రుగ్మతలు, గుండె జబ్బులు, కాలేయం లేదా మూత్రపిండాల సమస్యలు సహా ఇతర అవయవ గాయాలు వంటి వివిధ తీవ్రమైన ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి ఉద్దేశించబడ్డాయి. సంక్లిష్టమైన శస్త్రచికిత్సలు అవసరమయ్యే పిల్లలు లేదా తీవ్రమైన ఇన్ఫెక్షన్లు (డెంగ్యూ, మలేరియా, బ్రెయిన్ ఫీవర్, న్యుమోనియా మొదలైనవి), గాయాలతో బాధపడుతున్న పిల్లలు (రోడ్డు ట్రాఫిక్ ప్రమాదాలు, కాలిన గాయాలు కలిగిన పిల్లలు, మునిగిపోవడం, ఎత్తు నుండి పడిపోవడం, విష ప్రభావానికి గురికావటం మొదలైన వాటిని) నిర్వహించడానికి పిఐసియులు సన్నద్ధమయ్యాయి. పిల్లల ఆరోగ్య సంరక్షణలో అన్ని రకాల అత్యవసర పరిస్థితులు మరియు సంక్లిష్టతలను అన్ని రకాల పిఐసియులు నిర్వహించలేవు. నైపుణ్యం, శిక్షణ పొందిన, అనుభవజ్ఞులైన మానవశక్తి లభ్యతపై ఆధారపడి, పిఐసియులు లెవల్-1 నుండి లెవల్-4 యూనిట్లుగా వర్గీకరించబడ్డాయి, లెవెల్-4 యూనిట్లు అత్యున్నతమైనవిగా పరిగణించబడుతున్నాయి. కొన్ని పిఐసియులు నిర్దిష్ట విభాగాల క్లినికల్ పరిస్థితులను జాగ్రత్తగా నిర్వహించటానికి అత్యంత ప్రత్యేకమైనవి, ఉదాహరణకు కాలేయ మార్పిడి లేదా మూత్రపిండ మార్పిడి



శస్త్రచికిత్సల తర్వాత పిల్లలు లేదా గుండె పరిస్థితుల కోసం ఆపరేషన్ చేయబడిన పిల్లలు మొదలైన వారికి అవసరమైన సేవలు అందిస్తాయి. పిల్లల కోసం క్రిటికల్ కేర్ లో అధునాతన శిక్షణతో పిఐసియులలో పనిచేస్తున్న వైద్యులు, పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్‌లు. ఈ నిపుణులు పిల్లల శారీరక అవసరాలు క్లిష్టమైన సంరక్షణ పరిస్థితులలో పెద్దల నుండి ఎలా భిన్నంగా ప్రతిస్పందిస్తాయో అర్థం చేసుకుంటారు. పిఐసియు బృందంలో అత్యంత నైపుణ్యం కలిగిన, ప్రత్యేకమైన నర్సుల బృందం కూడా ఉంది, ఏదైనా మంచి పిఐసియులో అత్యంత కీలకమైన భాగం ఇది. వైద్యులు, నర్సులే కాకుండా, మంచి పిఐసియు బృం దంలో రెస్పిరేటరీ థెరపిస్ట్‌లు, క్లినికల్ ఫార్మసిస్ట్‌లు, పోషకాహార నిపుణులు, సామాజిక కార్యకర్తలు ఉంటారు, వీరంతా ప్రతి రోగి సంరక్షణలో కీలక పాత్రలు పోషిస్తారు. పీడియా ట్రిక్ ఇంటెన్సివిస్ట్‌ల పాత్ర పిఐసియు యొక్క నిర్వహణకు పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్‌లు అవసరం. వారు పిల్లల సంరక్షణ ప్రణాళికను పర్యవేక్షిస్తారు, వారి చికిత్స యొక్క అన్ని అంశాలలో పాల్గొంటారు. ఈ నిపుణులు ప్రాణాలను రక్షించేందుకు అవసరమైన జోక్యాల గురించి వేగంగా నిర్ణయాలు తీసుకోవడానికి మరియు తమ పీడియాట్రిక్ రోగులకు తరచుగా అవసరమైన మెకానికల్ వెంటిలేటర్లు, ఇంట్రావీనస్ లైన్‌లు మరియు మానిటరింగ్ సిస్టమ్‌ల వంటి సంక్లిష్ట సాంకేతికతలను నిర్వహించడానికి శిక్షణ పొందుతారు. పీడియాట్రిక్ సబ్-స్పెషాలిటీల నుండి మద్దతు: పీడియాట్రిక్ న్యూరాలజిస్ట్, పల్మనాలజిస్ట్, హెమటాలజిస్ట్, నెఫ్రాలజిస్ట్, గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, ఎండోక్రినాలజిస్ట్, సర్జన్లు (పీడియాట్రిక్ సర్జన్లు, ప్లాస్టిక్ సర్జన్లు, ఆర్థోపెడిక్ సర్జన్లు, ఫాసియో-మాక్సిల్లరీ సర్జన్, న్యూరో సర్జన్ మొదలైనవి). వంటి ముఖ్యమైన పీడియాట్రిక్ సబ్‌స్పెషలిస్ట్‌ల సహాయం లేకుండా లెవల్-3 లేదా లెవెల్-4 పీఐసీయూ పూర్తికాదు. పిఐసియు బృందానికి మైక్రోబయాలజీ, పాథాలజీ, రేడియాలజీ విభాగాలు, వీలైతే నమ్మకమైన బ్లడ్ బ్యాంక్ నుండి కూడా మద్దతు అవసరం.

**సంరక్షణ యొక్క ఆర్థిక అంశాలు** ; పీఐసీయూ సంరక్షణ ఖర్చు విపరీతమైన ఆందోళన కలిగిస్తుంది. పిఐసియులలో పెరుగుతున్న సంరక్షణ వ్యయాన్ని ఎదుర్కోవడంలో బీమా కవరేజ్ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. వివిధ ప్రభుత్వ పథకాలు, వివిధ స్వచ్ఛంద సంస్థల నుండి వచ్చే విరాళాలు కూడా సంరక్షణ ఖర్చును తీర్చడంలో కుటుంబాలకు సహాయపడతాయి.

**కుటుంబాలకు కౌన్సెలింగ్, కుటుంబ-కేంద్రీకృత సంరక్షణ:** ఆధునిక పిఐసియు బృందాలు పీఐసీయూలలో తమ పిల్లల సంరక్షణలో కుటుంబాల ప్రమేయంపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నాయి. ఏదైనా మంచి పీఐసీయూలో, వైద్య చికిత్స బృందం రోజువారీ కౌన్సెలింగ్‌లో భాగంగా కుటుంబ సభ్యులతో సన్నిహితంగా కలిసి పనిచేస్తుంది. వారి పిల్లల చికిత్స మరియు సంరక్షణ ఖర్చు మాత్రమే కాకుండా మొత్తం పురోగతి ఎలా ఉంది, పీఐసీయూ నుండి వారి బిడ్డను త్వరగా తీసుకువచ్చేందుకు వారు కలిసి పని చేయడానికి ఎలా ప్రణాళిక చేస్తున్నారు అనేది చెబుతారు. అవగాహన, విద్య పిల్లలను పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో ఎప్పుడు, ఎందుకు చేర్చాలనేది సామాన్య ప్రజలకు తెలియదు. తల్లిదండ్రులు తరచుగా పరిస్థితి యొక్క తీవ్రతను గుర్తించడంలో విఫలమవుతారు, దీనివల్ల సమస్య తీవ్రమవుతుంది, సంభావ్య ప్రాణాలను రక్షించే వైద్య సంరక్షణ పొందటమూ ఆలస్యం అవుతుంది. తీవ్రమైన అనారోగ్యం, పిఐసియు సేవల లభ్యత యొక్క హెచ్చరిక సంకేతాలపై ప్రజలకు అవగాహన కల్పించడం చాలా కీలకం. మెనింజైటిస్ (మెదడు జ్వరం), సెప్టిక్ షాక్ (రక్తపోటు పడిపోవడంతో రక్త ఇన్ఫెక్షన్) లేదా తక్షణ వైద్య సహాయం అవసరమయ్యే తీవ్రమైన అలెర్జీ వంటి తీవ్రమైన పరిస్థితుల సంకేతాలను గుర్తించడం కూడా ఇందులో భాగంగా ఉంది. నివారణ చర్యలుపిఐసియు సేవల అవసరాన్ని తగ్గించడంలో ప్రివెంటివ్ హెల్త్‌కేర్ కూడా ముఖ్యమైనది. పిల్లలు తీవ్రమైన అనారోగ్యాలను నివారించడంలో సహాయపడే అవసరమైన అన్ని టీకాలు తీసుకున్నారని నిర్ధారించుకోవడం ఇందులో ఉంది. పరిశుభ్రత, స్వచ్ఛత ను మెరుగుపరచడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చు. అంతేకాకుండా, ఇంట్లో, రోడ్డుపై సురక్షితమైన పద్ధతులను ప్రోత్సహించడం వలన అత్యవసర సంరక్షణ అవసరమయ్యే గాయాలు, ప్రమాదాల సంఖ్యను తగ్గించవచ్చు. చివరగా సూక్ష్మంగా చెప్పాలంటే, భారతదేశంలోని పిఐసియులు పీడియాట్రిక్ హెల్త్‌కేర్‌లో ముఖ్యమైన పాత్ర పోషిస్తుండగా, ఈ సౌకర్యాల గురించి ప్రజలకు అవగాహన, విద్యను పెంచాల్సిన అవసరం ఉంది. తల్లిదండ్రులు, సంరక్షకులకు తీవ్రమైన అనారోగ్యాల లక్షణాలు, పిఐసియు యొక్క నిర్వహణ, పిల్లలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడే నివారణ చర్యలపై అవగాహన కల్పించాలి. ఈ అంశాలను అర్థం చేసుకోవడం వల్ల పీఐసీయూ వనరులను సకాలంలో, ప్రభావవంతంగా ఉపయోగించడం సాధ్యమవుతుంది, ఫలితంగా పిల్లలకు మెరుగైన ఆరోగ్య ఫలితాలు వస్తాయి.

# దుర్గానగర్‌లో పర్యటించిన కార్పోరేటర్ కళ్లెం

వనస్థలిపురం, మేజర్‌న్యూస్ః హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని దుర్గానగర్ కాలనీలో కార్పోరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి పర్యటించారు. కాలనీ వాసుల కోరిక మేరకు పర్యటించిన ఆయన కాలనీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలోని పలు వీధుల్లో భూగర్భ డ్రైనేజీ లేదని, మంచినీటి పైప్ లైన్ సౌకర్యం లేదని వివరించారు. కాలనీలో తరుచు విద్యుత్ సమస్యలు తలెత్తుతున్నాయని కార్పోరేటర్‌కు వినతి పత్రం అందజేశారు. స్పందించిన కార్పోరేటర్ పటిష్టమైన ప్రణాళికతో దశల వారిగా కాలనీలోని సమస్యలన్నింటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సైదులు, సభ్యులు బీరప్ప యాదవ్, రవి తదితరులు పాల్గొన్నారు.



# గుడ్ సామరిటాన్స్ ఇండియా 'సేవ...'




ముషీరాబాద్, మేజర్‌న్యూస్ ః సికింద్రాబాద్ గురుద్వార్ ఎదురుగా గల 24బి ఆర్టీస్ సిటీ బస్టాప్‌లో 'గుడ్ సామరిటాన్స్ ఇండియా' స్వచ్ఛంధ సంస్థరాగిమాల్ట్ మార్చి 4 నుండి బాటసారులకు, ప్రయాణికులకు ఉచితంగా అందిస్తున్నారు. 70వేల గ్లాసులను ఇప్పటివరకు అందించారని నిర్వాహకులు తెలిపారు. క్లాస్ టవర్, గాంధీహాస్పటల్(సికింద్రాబాద్)లో ఇప్పటివరకు 52వేల గ్లాసులు రాగిమాల్ట్ పంచామన్నారు. ఈ కార్యక్రమంలో మంగ,స్వప్న, కరుణ పాల్గొన్నారు. ఈమేరకు సంస్థ వ్యవస్థాపకులు జార్జి తెలిపారు.

# బీజేఎంసీలో మాన్సూన్ జాగ్రత్తలపై సమీక్ష నిర్వహించిన కమిషనర్ శరత్‌చంద్ర

గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 03) : రానున్న వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని ముందు జాగ్రత్త వహించి ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రీ మాన్సూన్, మాన్సూన్, పోస్ట్ మాన్సూన్‌లో చేపట్టాల్సిన జాగ్రత్త చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఎక్కడెక్కడ సమస్యాత్మక ప్రాంతాలు ఉన్నాయో గుర్తించి ఆ ప్రాంతాలపై దృష్టి పెట్టాలని సూచించారు. అనంతరం కమిషనర్ శరత్‌చంద్ర మాట్లాడుతూ.. కార్పోరేషన్ పరిధిలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటామన్నారు. వర్షాల తీవ్రతను బట్టి సిబ్బంది పకడ్బందీగా పని చేసి ఏర్పాట్లు చేయాలన్నారు. ఎప్పుడు ఎవరూ ఫోన్ చేసినా తక్షణమే స్పందించేలా చూడాలన్నారు. ఈ ఒఆర్యక్రమంలో మేనేజర్ వీ.వేణుగోపాల్‌రెడ్డి, డిప్యూటీ ఈఈ జీ.యాదయ్య, ఏఈ రాజ్‌కుమార్, నరేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# జె.ఎన్.టి.యు. ఫైన్ అండ్ ఆర్ట్స్ కాలేజీలో నాంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

సిటీబ్యూరో, మేజర్‌న్యూస్ః సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని నాంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించిన ఏన్నికల కౌంటింగ్ మాసబ్‌ట్యాంక్‌లోని జె.ఎన్.టి.యు. ఫైన్ అండ్ ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు నాంపల్లి నియోజకవర్గం ఏన్నికల ఏ.ఆర్.ఓ. బి. లావణ్య "మేజర్‌న్యూస్"కు తెలిపారు. నాంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్‌లో మొత్తం 277 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, ఓట్ల లెక్కింపుకు ప్రత్యేకంగా 14 టెబుళ్ళను ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఓట్ల కౌంటింగ్‌కు పూర్తి ఏర్పాట్లు చేపట్టామని, పోలింగ్ కేంద్రాలవద్ద ఏవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే, వారి భరతం పడతామని ఆమె హెచ్చరించారు.

# భారీ వర్షాలతో నష్టపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

**– మాడ్గుల మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్**

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 03): మాడ్గుల మండలంలో ఆదివారం కురిసిన భారీ వర్షాలతో ఇండ్లు, పంటలు నష్టపోయిన బాధితుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని మాడ్గుల మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్ కోరారు. ఈదురుగాలులతో కూడిన భారీ వర్షానికి నిరుపేద కుటుంబీకుల రేకుల ఇండ్ల, పశువుల షెడ్ల పైకప్పు రేకులు ధ్వంసమయ్యాయని, అంతేగాకుండా పేద, మధ్యతర గతివర్గాల రైతుల వ్యవసాయభూముల్లో సుమారు 60కి పైగా విద్యుత్ స్థంభాలు నేలకొరిగి రైతులు, సామాన్య ప్రజలు ఆందోళనకు గురవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం జర్పులతాండలో సోమవారం మాజీ ఎంపిపి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ గంట కాలం పాటు కురిసిన భారీ వర్షంతో పెద్దపాటి వృక్షాలు సైతం నేలకూలి మండలంలోని వివిధ గ్రామాల రహదారులపై రాకపోకలు నిలిచిపోయాయని, గతంలో ఎప్పుడు లేనివిధంగా కురిసిన భారీ వర్షానికి నష్టపోయిన బాధిత కుటుంబాలన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆయన కోరారు.



# బాలు పాట కమనీయం - వ్యక్తిత్వం రమణీయం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ః తన మధురమైన గళంతో పాటకు పట్టాభిషేకం చేసిన మహా గాయకుడు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం అని తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పోరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అన్నారు. సోమవారం నాగోల్‌లోని కో ఆపరేటివ్ బ్యాంక్ కాలనీలో ప్రముఖ సాంస్కృతిక సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో గాన గంధర్వుడు ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం 78వ జయంతి ని వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌గుప్తా ముఖ్య అతిధిగా పాల్గొని బాలసుబ్రహ్మణ్యం చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు అన్ని భారతీయ భాషల్లో 40 వేలకు పైగా పాటలు పాడిన అరుదైన గాయక శ్రేష్టుడు బాలు అంటూ ప్రస్తుతించారు. తన యాభై ఐదు సంవత్సరాల సుధీర్ఘ సంగీత ప్రయాణంలో గాయకుడిగా, నటుడుగా, నిర్మాతగా , డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా ఆయన బహుముఖ ప్రజ్ఞ అనితర సాధ్యమైనది అన్నారు. ముఖ్యంగా పాడుతా తీయగా కార్యక్రమం ద్వారా ఎన్నో వేలాదిగా యువ గళాలను పరిచయం చేసి వృత్తి రీత్యా వారంతా గాయకులుగా జీవనం సాగించేలా గొప్ప అవకాశం కల్పించారంటు ప్రశంసించారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ఆయన పేరిట ఓ సంగీత విశ్వ విద్యాలయం ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఉప్పల ఆకాంక్షించారు. ప్రముక రచయిత, గాయకుడు చిమ్మపూడి శ్రీరామమూర్తి మాట్లాడుతూ బాలు పాట కమనీయం, మాట రమణీయం, సంస్కారం అనుసరణీయం అంటూ కొనియాడారు. బాలు పాటలోని సాహిత్యం, ఉచ్ఛారణ విషయాల్లో ఎంతో శ్రద్ధ కనబరిచే వారన్నారు. సినీ దర్శకుడు డా. పిసి ఆదిత్య మాట్లాడుతూ ప్రతి పాటకు ప్రాణ ప్రతిష్ట చేసిన అరుదైన గాయకుడు బాలు అన్నారు. ఆకృతి సుధాకర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో చిమ్మపూడి సహ కార్యదర్శి మురళీ కృష్ణతో పాటు పలువురు సంగీతాభిమానులు పాల్గొన్నారు.

# విద్యా వ్యాపారం చేస్తున్న కార్పోరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**• గుర్తింపు లేని పాఠశాలలను మూసి వేయాలి • ఎస్.ఎఫ్.ఐ ఎల్బీనగర్ కార్యదర్శి మీసాల స్టాలిన్**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃగుర్తింపు లేకుండా చెలామని అవుతున్న కార్పోరేట్ పాఠశాలలపై విద్యా శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ ) ఆధ్వర్యంలో ఆంధోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎస్ఎఫ్ఐ ఎల్బీనగర్ డివిజన్ కార్యదర్శి మీసాల స్టాలిన్ పేర్కొన్నారు. ప్రభుత్వ గుర్తింపు లేకుండా పాఠశాల పేరుతో విద్యార్థుల తల్లిద ండ్రుల దగ్గర నుండి లక్షల్లో డబ్బులు వసూలు చేస్తున్న విద్యా సంస్థల యాజమాన్యాలపై విద్యా శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని అనేక కార్పోరేట్ పాఠశాలలు అక్రమంగా పుస్తకాలు అమ్ముతు విద్యా వ్యాపారం చేస్తున్నాయని ఆయన మండి పడ్డారు. ఇలాంటి అక్రమాలపై విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదని స్టాలిన్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతు కార్పోరేట్ శక్తులు వాళ్ల ఇష్టం వచ్చిన ఫీజులు చెబుతూ వసూలు చేస్తున్నారని, విద్యతో వ్యాపారం చేస్తు తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్న విద్యా సంస్థల గుర్తింపును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు. విద్యా శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆంధోళన కార్యక్రమాలు తప్పవని స్టాలిన్ హెచ్చరించారు.

# 30న 'నీ స్నేహం కోసం' కథానికల సంపుటి ఆవిష్కరణ




ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : ఈనెల 30 ఆదివారం ఉదయం 10గం.నుండి 1గం. వరకు తంగెళ్ళపల్లి కనకాచారి రాసిన కథల పుస్తకం 'నీ స్నేహం కోసం'ఆవిష్కరణ సభను కామన్ డయాస్ ఆధ్వర్యంలో ఆవిష్కరిస్తున్నారు. ఈమేరకు సంస్థ ప్రధానకార్యదర్శి తంగెళ్ళపల్లి రమాదేవి ఓ ప్రకటనలో తెలిపారు ఇది తంగెళ్ళపల్లి వెలువరిస్తున్న 9వ పుస్తకమని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రంగాలకు చెందిన 12మంది ప్రతిభావంతులకు తెలంగాణ గ్రంథాలయ ఉద్యమనేత , సాహితీకారుడు శ్రీవట్టికోట ఆళ్వారు స్వామి స్మారక ప్రతిభాపురస్కారాలను ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యఅతిథిగా డా.కేవీరమణాచారి, హైమవతిభీమన్న భీమన్నసాహితీనిధి అధ్యక్షురాలు, సాహితీకారులు శైలజామిత్ర,డా.పి.లలితవాణి,జయసూర్య అతిథులుగా హాజరవుతారి, తెలంగాణ తల్లి రూపశిల్పి బీవీఆర్ చారి సభకు అధ్యక్షత వహిస్తారని రమాదేవి తెలిపారు. తె లంగాణ భాషా సాంస్కృతిక శాఖ, రవ్వలకొండ విశ్వబ్రాహ్మణవేదికతో కలసి కామన్‌డయాస్ ఈ పుస్తకావిష్కరణవేడుక నిర్వహించనుంది.

# ఘనంగా చార్వి ఆర్ట్స్, కల్చరల్ అసోసియేషన్ వారి 10వ సాంస్కృతిక కార్యక్రమం

**• ఆకట్టుకున్న సినీ చిత్ర గీత విభావరి • పేద గాయకులకు సహకారం అందించాలి**

**• సామాజిక కార్యకర్త చేపూరి శంకరయ్య**

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃచార్వి ఆర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వారి తెలుగు, హిందీ సినీ చిత్ర గీత విభావరి హిట్ మెలోడీస్ పదవ సాంస్కృతిక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కళాకారులు ఆలపించిన తెలుగు, హిందీ సినీ పాటలు ఆహుతులను ఎంతగానో ఆలరించాయి. ఈ కార్యక్రమంలో గౌరవ అతిధిగా పాల్గొన్న మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు మాట్లాడుతూ తమ పాటలతో ప్రజలకు మదురానుభూతిని అందిస్తు వారిని తన్మయత్వంలో మునిగిపోయే విధంగా పాటలు ఆలపించి మన శ్యాంతిని కల్గించే గాయకులను, కవులు, కళాకారులను గౌరవించుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యతగా స్వీకరించాలని కోరారు. ఎంతో చక్కగా పాటలు పాడి ప్రేక్షకుల మనస్సు దోచుకున్న గాయనీ గాయకులను ఈ సందర్భంగా శంకరయ్య శాలువాలతో సత్కరించి ప్రశంసించారు. అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాసర్ల సురేష్ నిరుపేద గాయకులను పరిచయం చేస్తు వారిని ఆదుకుంటూ వారికి నిరంతరం తోడుండి వారికి సహకారాలు అందించాల్సిన అవసరం ఉందన్నారు.



ఈ సందర్భంగా అధ్యక్షులు కాసర్ల సురేష్ చేపూరి శంకరయ్యను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సోషల్ యాక్టివిస్ట్ దయాకర్, వి. వెంకటేశ్వర్‌రావు, కిషోర్, గాయని చైతన్య, ఇంద్ర ఆర్ట్స్ ఫౌండర్ ఇంద్ర, కుమారి అఖిల, నిర్మల, స్వాతి, రవికుమార్, బైరి శ్రీనివాస్, సుధీర్‌కుమార్, బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మద్యం దుకాణాలు,స్టార్ హొటళ్లు, క్లబ్స్, రెస్టారెంట్లు మూసివేత

**నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి**



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః హైదరాబాద్,సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంతోపాటు,కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపును పురస్కరించుకుని ముందు జాగ్రత్త చర్యగా హైదరాబాద్ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో మంగళవారం ఉదయం 6.00 గంటలనుంచి బుధవారం ఉదయం 6.00 గంటలవరకు తాత్కలికంగా మద్యం దుకాణాలు,స్టార్ హోటళ్లు, రెస్టారెంట్లు,క్లబ్బులులను మూసివేస్తున్నట్లు నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. నగర పోలీస్‌కమీషనరేట్ పరిధిలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లోకూడ 144 సెక్షన్‌ను విధించడం జరిగిందన్నారు. పార్లమెంట్,కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంగా ముగిసేలా నగర ప్రజలందరు,విధి నిర్వహణలో విధులు నిర్వహిస్తున్న తమ పోలీసులకు తగిన సహకారం అందించాలని, పార్లమెంట్, అసెంబ్లీ ఉప ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులుకూడ కౌంటింగ్ కేంద్రంలో ఎన్నికల కమీషన్ నియమించిన ఎన్నికల అధికారులు,సిబ్బందికి పూర్తిగా సహకరించాలన్నారు. అన్ని కౌంటింగ్ కేంద్రాలవద్ద మూడంచెల పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశామని, కౌంటింగ్ కేంద్రంవద్ద ఏ ఒక్కరు బాణా సంచాలు కాల్చరాదని, కౌంటింగ్ కేంద్రంలో ఘర్షణలకు దిగితే సహించేదిలేదని ఆయన హెచ్చరించారు.

# నువ్వులపై తెలంగాణ రాష్ట్ర గీతం



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ లో అతి అరుదైన మైక్రో కళాకారు డు ప్రదీప్ తెలంగాణ రాష్ట్ర గీతాన్ని 140 నువ్వులపై రాసి అబ్బురపరిచాడు. ఈ అరుదైన కళాకారుడు గత 12 ఏళ్లుగా ఈ మైక్రో కళాకారుడిగా ఎన్నో అద్భుతలను చేసినా ప్రభుత్వం గుర్తించలేదని గతంలో లో రేవంతన్న రెడ్డి రాష్ట్ర పీసీసీ అధ్యక్షు ఓనిగా ప్రకటించిన నేపథ్యం లో రేవంత రెడ్డి ఫోటో ను కూడా రాయి ఆకుపై చిత్రించడం జరిగిందనారు. ఇలాంటి అరుదైన కళాకారులను ప్రభుత్వం గుర్తించి ప్రోత్సాహించి ఆదుకోవలసిన అవసరం ఉంది. ప్రదీప్ గతంలో కూడా ఆవాలపై చిన్న చిన్న వస్తువులపై ఎన్నో విచిత్రాలను చిత్రించి ఆశ్చర్యప రిచారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా అందేశ్రీ రచించిన జయ, జ య హే తెలంగాణ గీతాన్ని కొన్ని మార్పులు చేయించి ప్రముఖ సంగీత దర్శ కులు ఎమ్. ఎమ్. కీరావాణి సంగీతం సమాకూర్చిన గీతాన్ని తెలంగాణ రాష్ట్ర గీతంగా ప్రభుత్వం ప్రకటించాగా ఆగీతాన్ని నువ్వులపై రాసి ఆశ్చర్యనికి గురించేశారు.

సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.

9494662279

మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072